# సూర్య

17 వ వసంతంలోకి

ఎన్టీఆర్ - కృష్ణా

శనివారం 04 మే 2024 పేజీలు 8


### నచ్చితేనే ఓటు వేయమని దమ్ముతో అడిగే నాయకుడు

## ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాత్రమే

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : తన అయిదేళ్ల పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చితేనేబీ ఓటు వేయమని దమ్ముతో అడిగే నాయకుడు దేశం మొత్తం మీద ఏకైక మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలో 19వ డివిజన్ ఇన్చార్జ్ బూరగ రామారావు ఇంటి నుండి ప్రారంభమై 19,18,17,16,20 డివిజన్లలో ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పర్యటించారు. పలు డివిజన్లలో మహిళలు ఆయనకు విజయ హారతులు ఇచ్చి తమ ప్రాంతాల్లోకి ఆప్యాయంగా స్వాగతం పలికారు. వైఎస్సార్ సిపి అధికారం



ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాత్రమేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన లోకి వచ్చిన నాటి నుంచి జగనన్న అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పేర్ని క్రిష్ణమూర్తి (కిట్టు) ప్రజలను ఉద్దేశించి తరువాయి 2లో..

## జగనన్న పాలన తో అభివృద్ధి సంక్షేమం సాధ్యం

### ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్

విజయవాడ, మేజర్‌న్యూస్: అభివృద్ధి, సంక్షేమానికి, జగనన్న పాలనే నిదర్శనం అని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ పేర్కొన్నారు.



శుక్రవారం కృష్ణలంక21వ డివిజన్,రణధీర్ నగర్ కట్ట,లాల్ బహదూర్ స్ట్రీట్,యస్.బి.ఐ రోడ్,కొల్ల వారి స్ట్రీట్,బీచ్ రోడ్,పాతగుడ్ల బజార్ ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ పుప్పాల కుమారితో కలిసి ఇంటింటి కి వెళ్లి ఎన్నికల ప్రచారం చేస్తూ తమ అమూల్య ఓటు ఫ్యాన్ గుర్తు పై వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్ మాట్లాడుతూ జగన్ హయంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్డింస్తున్నం అన్నారు.ప్రజలు మమ్మల్ని మన స్ఫూర్తిగా ఆశీర్వదిస్తు,జగన్ మళ్లీ ముఖ్యమంత్రి గా గెలవాలని ఆ తరువాయి 2లో..

### ఒక్క చాన్స్ పేరుతో

## ప్రజలను మోసగించిన 'జగన్'

### బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్: సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్ లెనిన్ సెంటర్ విజయ డైరీ పార్లర్ వద్ద నుండి సీతారాంపురం %శీశ్రీ్శ% ఎంప్లామెంట్ కార్యాలయం వరకు జనసేన భారతీయ జనతా పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు రోడ్ షో ద్వారా ఈ ఎన్నికల ప్రచార రోడ్ షో ను నిర్వహించారు. ఈ సందర్భంగా బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ఈ సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉండగా జరిగిన అభివృద్దే తప్ప ఈ వైసిపి పాలన లో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగ లేదు అని,చంద్రబాబునాయుడు అనుభవమున్న వ్యక్తి,పవన్ కళ్యాణ్ గారు నిబద్ధత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుంది ,జనసేన తెలుగుదేశం కలయికతో వైసీపీ పార్టీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యిందన్నారు. దీనికి తోడు ఎప్పుడు కూడా గత ప్రభుత్వాలు ఏవి కనీవినీ ఎరుగని రీతిలో కరెంటు చార్జీలు, ఇంటి పన్ను ,నీటి పన్ను, అలాగే ఎప్పుడు కలలో కూడా ఊహించలేనటువంటి చెత్త మీద పన్నేసినటువంటి ఈ ప్రభుత్వం ప్రజలపై మరింత భారాన్ని మోపి పసి పిల్లలు తాగే పాల మీద లీటరుకు 20 రూపాయలు పైనే పెంచారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కి మాత్రమే సంపద పెంచడం అభివృద్ధి చేయడం తెలుసు సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా ఒక్క నారా చంద్రబాబుకి మాత్రమే ఉందని ప్రజాభిప్రాయం కూడా అదే అన్నారు. నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయి అని, జాబ్ క్యాలండర్ అని చెప్పి యువతను మోసం చేశారు అని, వారంలో సీపీఎస్ రద్దని జిపిఎస్ తీసుకువచ్చారు. చివరకు అదీ లేక నిరుద్యోగులను మోసం చేసినది జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఈరోజు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీతాలు, పెన్షన్ లు కూడా వచ్చే పరిస్థితి లేదు అని. ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిజస్వరూపం ఈ 5 సంవత్సరాల లోనే బట్టబయలైందన్నారు. ఈ వైసీపీ వచ్చిన తర్వాత దెబ్బతిన్నటువంటి పేద బడుగు బలహీనవర్గాల కు నారా చంద్రబాబునాయుడు గారు అయితేనే న్యాయం చేస్తారని నారా చంద్రబాబునాయుడు గారు తెలుగుదేశం పార్టీ మాత్రమే ప్రజలకు ఎప్పుడు తోడుగా నిలబడ్డాయని కాబట్టి గెలుపు మనదే అని పేర్కొన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి

తరువాయి 2లో..

## మన తల రాత మనమే మార్చుకోవాలి..

- ●జగన్ అధర్మ పాలనను తరిమికొట్టాలి
- ●టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
- ●పశ్చిమంలో వైసీపీకి భారీ షాక్..
- ●పశ్చిమంలో పట్టుకోల్పోతున్న వైసిపి
- ●ఏడు డివిజన్స్ నుంచి నాయకులు వైసిపికి గుడ్ బై
- ●టిడిపి కండువా కప్పుకున్న వైసిపి డివిజన్ యూత్ వింగ్ లీడర్స్
- ●టీడీపీకి మద్దతు ప్రకటించిన మైనార్టీ, బిసి, విద్యార్థి నాయకులు

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు ప్రజల తలరాతలు మారుస్తాడని నమ్మి ఒక ఛాన్స్ ఇస్తే... రాష్ట్రాన్ని దోచి జగన్ తన బినామిలా తలరాతలు మార్చాడు . ఐదేళ్ల నుంచి ప్రజల్ని పీడించుకు తింటున్న జగన్ నుంచి విముక్తి పొందటానికి మన తలరాత మనమే మార్చుకోవాలి. ఇందుకోసం అధర్మపాలన చేస్తున్న జగన్ ను ఓడించి తరిమికొట్టాలని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో పశ్చిమ నియోజకవర్గం నుంచి దాడి మురళీకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ చేరికలు జరిగాయి. వైసిపి మైనార్టీ సిటీ జనరల్ సెక్రటరీ సయ్యద్ ఇంతియాజ్ తో పాటు 55వ, 53వ,



51వ, 45వ, 50వ, 54వ,55వ డివిజన్స్ కి చెందిన వైసిపి యూత్ ప్రెసిడెంట్స్, బిసి నాయకులు భారీ సంఖ్యలో పార్టీ విడి..టిడిపిలో చేరారు. వీరందరికి కేశినేని శివనాథ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా తరువాయి 2లో..

### సంక్షేమం పేరుతో

## ప్రతి పథకంలోను స్కామ్

### 10వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో నందమూరి రామకృష్ణ



8లో..

(మొదటిపేజీ తరువాయి)

## ప్రజలను మోసగించిన 'జగన్'

వర్యులు అదేవిధంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, సంయుక్తంగా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో లో మహిళలందరికీ %=ఙ% బస్సులో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు చొప్పున ఇవ్వడం, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు ఇవ్వడం, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం,20 లక్షల మంది యువతకు ఉపాధి నిరుద్యోగులకు యువకులం నిధి నుంచి నెలకు 3,000 నిరుద్యోగ భృతి, ఇంటింటికి మంచినీరు పథకం, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండ, అలాగే పేదలను సంపన్నులను చేసే %ూ%4 ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం గురించి పూర్ %ుశీ% రిచ్ అనే పథకాలు వంటివి వారికి వివరించడం జరిగినది అని తెలిపారు.ఈ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ఎన్నికలకు ఇంకా 10 రోజులు సమయం మాత్రమే మిగిలి ఉంది ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని పాల ద్రోలి మళ్లీ ప్రజలకు స్వర్ణ యుగం లాంటి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడానికి సైకిల్ గుర్తు మీద ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా కేసినేని శివనాద్ చిన్ని గారిని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బోండా ఉమా మహేశ్వర రావు ని గెలిపించుకోవాలని కోరారు.

## ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాత్రమే

మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు రుణమాఫీ విషయంలో ప్రజలకు ఎన్నో మాయమాటలు చెప్పేడని, మీరెవరూ...బ్యాంకుల నుండి బంగారం విడిపించుకోవద్దని, తానూ అధికారంలోనికి వచ్చిన తర్వాత మీ కాగితాలు ఇప్పించే బాధ్యత నాదేనని ఉత్తుత్తి హామీలు గుప్పించారన్నారు. ఆనాడు ప్రజలు ఆయనను నమ్మి గెలిపించి 2014 లో అధికారం అప్పగిస్తే, వంచన చేశారన్నారు. కుటుంబం అంతా ఒక యూనిట్ అని, కుటుంబానికి లక్షా 50 వేల రూపాయలు మాత్రమే అని అన్నారు. అలాగే, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ తదితర ఎగ్గొట్టే నిబంధనలు పెట్టి చంద్రబాబు నాయుడు మాట తప్పారన్నారు. గతంలో ఆయన పాలనలో ప్రతి ప్రభుత్వ పథకానికి కటాఫ్ డేట్ ఉండేదని దాంతో ఎందరో వాటికి దరఖాస్తు చేసుకోలేని ఇబ్బందులు ఉండేవన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయన్నారు. ఇళ్లస్థలాలు అందరితో పాటు ఏదైనా కారణంతో రాకపోతే, మరోసారి దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉందన్నారు, పథకాల లబ్ధి పొందేందుకు నిర్ణీతసమయం, కాలవ్యవధి అంటూ ఏమీ ఉండదని, చంద్రబాబు నాయుడు మరోమారు అబద్ధాలా హామీలతో మళ్ళీ ప్రజల ముందుకు వచ్చారని ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు నిజంగా మేలుచేసే జగనన్నను మళ్ళీ గెలిపించుకోవాలని మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు వైసీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన తల రాత మనమే మార్చుకోవాలి..

కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. వైసిపి మేనిఫెస్టో లో జగన్ మూడు రాజధానులని చెప్పడంతో రాష్ట్రాభివృద్ధి కాంక్షించే ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు



టిడిపిలో వచ్చి చేరుతున్నారని తెలిపారు. జగన్ పాలనలో రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేక యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారన్నారు. గతంలో ఎన్నో మాయమాటలతో ప్రజలను మోసం చేసి ఓట్లు రాబట్టుకున్నజగన్ కి ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని చెప్పారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాబోతుందని తెలిపారు. అధికారంలోకి రాగానే మైనార్టీ సంక్షేమం కోసం చంద్రబాబు కృషి చేస్తారన్నారు. వైసిపి వీడి టిడిపి పార్టీలో చేరిన వారిలో మైనార్టీ నాయకులు షేక గఫ్ఫార్, షేక్ ఏసుబ్, మహ్మద్ ఫయాజ్, మహ్మద్



అయాజ్, షేక్ అల్లాభక్షు, సలీమ్ వున్నారు. అలాగే బిసి నాయకులు రామ



కిషోర్, సురేష్, నక్కా అరవింద్, యశ్వంత్, ప్రసాద్, దాడి కుమార్, నక్కా రమేష్, దాస్ జోసప్, యూత్ వింగ్స్ ప్రెసిడెంట్స్ రసూల్, తేజ, హరి, నాగరాజు, మోహిత్,వీర్ల దినేష్, సమీర్, అదిల్ తోపాటు వీరికి మద్దతుగా వారి స్నేహితులు, కుటుంబ సభ్యులు కూడా వున్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.ఎస్.బేగ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెటేటి రాజమోహన్, టిడిపి నాయకులు నహీద్ అంజూమ్, పలెవెల బుజ్జి, పైడ ముక్కల రాజు, దాడి గంగాధర్, పైడముక్కల సుధీర్, హుజుర్ సునీల్ లతో పాటు మైనార్టీ, బిసి నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

........................28,29,40,41

## జగనన్న పాలన తో అభివృద్ధి సంక్షేమం సాధ్యం

భగవంతుని కోరుకుంటున్నారు. చంద్రబాబు చేసిన పాపం వలన ఫించన్లు పంపిణి వద్ద వృద్ధులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు.నిమ్మగడ్డ రమేష్ ద్వారా ఫించన్లు పంపిణి అడ్డుకున్నా దుర్మార్గుడు చంద్ర బాబు నాయుడు అని అన్నారు.ఇప్పుడు దొంగే దొంగ దొంగ అని అరిసినట్లు చంద్రబాబు యెల్లో మీడియాలో విష ప్రచారం చేపిస్తున్నారు.ప్రజలు ఎవరు టీడీపి వాదనలు వినే పరిస్థితిలో లేరు అన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ నీ ప్రజలు ఛీదరించుకుంటున్నారు.ప్రజలు తిరగబడుతున్నారు అని గ్రహించి ప్రచారం కూడా చేయటం లేదు.అభివృద్ధి పనులను అడ్డుకుంటూ వారి ఉసురు పోసుకుంటున్నారు.కాంట్రాక్టర్ గద్దె రమేష్ కి మంచి చేయాలని పనులు



అడ్డుకున్న గద్దె రామ్మోహన్,రమేష్ వద్ద నుంచి తీసుకున్న డబ్బులతో గద్దె రామ్మోహన్ కాల్ మని బెట్టింగ్ సెక్స్ రాకెట్ లకు ఉపయోగిస్తున్నారు .దీనిపై ఎక్కడ అయిన మాట్లాడటానికి నేను సిద్ధం..నీవు సిద్ధమా అని ఆయన ప్రశ్నించారు.దమ్ముంటే గద్దె రామ్మోహన్ దీనిపై ప్రమాణం చేయాలి.చేసేవన్నీ తప్పుడు పనులు,,ప్రజల వద్ద మాత్రం సౌమ్యంగా నటిస్తారు.ఐదు సంవత్సరాల పాటు కోటి రూపాయలు పనులు కూడా చేయలేక పోయాన అసమర్థ పాలనను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్.గద్దె రామ్మోహన్ బండారం మొత్తం ప్రజలు కి తెలిసిపోయింది చెప్పరు.వైసిపి హయంలో మాత్రమే అభివృద్ధి, సంక్షేమం పనులు జరిగాయి.తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే మీ కొడుకు లాగ సేవ చేసుకుంటానీ కోరారు.పది సంవత్సరాలపాటు ఎంఎల్‌ఏ గా ఉండి గద్దె రామ్మోహన్ చేసింది శూన్యం,ప్రజలు అందరూ గద్దె కి బై బై చెప్పే రోజులు దగర లో ఉన్నాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్వనేని మురళిని కండువా చేసి ఆహ్వానించిన ఎంపీ కేశినేని నాని

**-పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ**

**-భారీ గజమాలతో స్వాగతం**

**-ఉత్సాహంతో మురళి యూత్ భారీ బైక్ ర్యాలీ**

నందిగామ, మే 3, మేజర్ న్యూస్: ప్రముఖ వ్యాపారవేత్త, కమ్మ సంఘం నాయకులు నర్వనేని మురళి ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ సమక్షంలో వైసిపి పార్టీలో చేరారు. మురళి ఇంటి వద్ద నుంచి వైసిపి కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ 1994 నుండి 2019 వరకు, తెలుగుదేశం పార్టీ, కంచుకోటగా నిలబెట్టినటువంటి దేవినేని వెంకటరమణ దేవినేని ఉమామహేశ్వరరావు, దేవినేని నియోజకవర్గంలో అడుగుపెట్టిన దగ్గర నుండి 25 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ కి నందిగామ నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాలలో, గ్రామ గ్రామాన, ఆనాటి నుండి 2019 వరకు తెలుగుదేశం పార్టీవాళ్ళు, అందర్నీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీలో ఉన్న, ప్రత్యర్థి నాయకులను సైతం, తమ మాట వినే విధంగా తన నాయకత్వాన్ని బలపరిచే విధంగా, దేవినేని వెంకటరమణ దేవినేని ఉమామహేశ్వరరావు తంగిరాల ప్రభాకర్ రావు, టీడీపీ పార్టీ నీ నందిగామ నియోజకవర్గం లో బలోపేత%శీ% అయింది. 2023 లో కావేరి టైల్స్ ప్రారంభోత్సవ సమయంలో తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్న కేశినేని శ్రీనివాస్ (నాని) నీ ముఖ్య అతిథిగా పిలిచి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో నందిగామ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మళ్ళీ ఊపు తీసుకొచ్చే విధంగా భారీ ర్యాలీ పెట్టి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీ జెండాలతో, కావేరి టైల్స్ ను ప్రారంభించడానికి వచ్చిన కేశినేని నానీ ఆధ్వర్యంలో నందిగామ నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపిన విన ఉపయోగం లేదు.అప్పటినుండి ఇప్పటిదాకా నందిగామ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడుగా కేశినేని శ్రీనివాస్ (నాని )వీరాభిమానిగా ఉంటూనే అనేక రకాలుగా పేద



బడుగు బలహీన వర్గాలు సహాయ సహకారాలు అందిస్తూ నందిగామ నియోజకవర్గం లో ప్రముఖ వ్యాపారవేత్తగా రాజకీయ నాయకుడుగా ఎదుగుతున్న తరుణంలో, కొంతమంది స్వార్థపరుల స్వార్థ రాజకీయాలకు, తను ఏ రకమైనటువంటి తన రాజకీయ ఆశయాలకు స్థానం ఇవ్వను ఇవ్వలేను అనే విధంగా నందిగామ నియోజకవర్గంలో తనకి వస్తున్న ఆదరణ చూసి తనపై చేస్తున్న కుట్రలు కుతంత్రాలకు తనదైన శైలిలో పులిస్టాపులు పెట్టుకుంటూ తనదైన శైలి లో రాజకీయ ప్రత్యర్థులకు, అనేక రకాలుగా, అడుగడుగునా తనపై వస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ, రాజకీయరంగంలో యువకుల్లో ఉత్సాహాన్ని నింపుతూ ఏ సమయంలో అయినా సరే నేను సహాయ సహకారాలు అందిస్తూ సహాయాన్ని మీకు అండగా ఉంటా అంటున్న నర్వనేని మురళి.అదే కోణంలో నందిగామ నియోజకవర్గంలో,విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేసినేని శ్రీనివాస్ నాని నాయకత్వాన్ని బలపరుస్తూ, నందిగామ నియోజకవర్గంలో పాటు విజయవాడ పార్లమెంట్ సెగ్మెంట్లో కేశినేని నాని నాయకత్వంలో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాని ఎగరవేసే విధంగా, కేశినేని శ్రీనివాస్ నాని గారిని హ్యాట్రిక్ విజయాన్ని, అందించే విధంగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నందిగామ జిల్లా అత్యధిక మెజార్టీని విజయవాడ పార్లమెంట్ అభ్యర్థికి తెప్పించే విధంగా పనిచేస్తానని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నర్వనే నీ మురళి అండ్ టీం బైక్ ర్యాలీతో భారీ ఊరేగింపుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ని సాగనంపాలి

కంచికచర్ల మే 3 మేజర్ న్యూస్ మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర అభివృద్ధిని సర్వ నాశనం చేసిన ఘనుడు జగన్ రెడ్డి అని తెదేపా జనసేన నాయకులు ఆరోపించారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులైన నందిగామ నియోజకవర్గం అభ్యర్థిని సౌమ్య విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాధులను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండల టిడిపి పార్టీ



అధ్యక్షులు కోగంటి ఆధ్వర్యంలో 7 ,8 వార్డుల నందు తెదేపా జనసేన కార్యకర్తల నాయకులు పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తెదేపా జనసేన నాయకులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ పాలన అంతా అవినీతి మయంగా మారిందన్నారు. చంద్రబాబు నాయుడు అందించిన మేనిఫెస్టో జనరంజికంగా ఉందని ప్రజలకు తెలియజేశారు. ముఖ్యంగా ఈ మేనిఫెస్టో నందు మహిళలకు పెద్దపీట వేశారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని ఆయనను తిరిగి ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే ఎన్డీఏ కూటమి అభ్యర్థి అయినా తంగిరాల సౌమ్యను కేశినేని శివనాధులను అత్యధిక మెజార్టీతో సైకిల్ పై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను తెదేపా జనసేన నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.పి, నన్నపనేని సీతారామరాజు, వేమ కిషోర్, నన్నపనేని బాబు, గుర్ర%శీ% రామకృష్ణ, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమ వెంకటరావు ,నన్నపనేని సాంబశివరావు, నంబూరు నాగేశ్వరరావు ,గుత్తా ఓంకార్ ,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లడి కోటేశ్వరరావు ,వేంప కొండ, పొన్న పూల శ్రీకాంతు, పరిటాల పవన్ చలువాది నాగేశ్వరరావు ,గ్రంధి దుర్గారావు ,నంబూరు దుర్గారావు, జనసేన నాయకులు నాయని సతీష్, తోట ఓంకార్, ఖమ్మంపాటి తిరుమలరావు, కొటారు దేవేంద్ర, జెర్రిపోతుల చంటి, కంతేటి సాయిబాబా ,నరసింహారావు ,బుడ్డి నాని ,షేక్ జానీ ,బాజీ,బర్రె వాసు, పఠాన్ బాజీకాన్, షేక్ మస్తాన్, షేక్ ఇమాంబి ,ఉప్పు శ్రీనివాసరావు, నాగవరపు వెంకటేశ్వరరావు ,టిడిపి జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# సెక్షన్ 144(2) సిఆర్.పి.సి. కింద ఆదేశాలు జారీచేసిన జిల్లా ఎన్నికల అధికారి

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ నియోజకవర్గాలకు ఈనెల 13వ తేదీ పోలింగ్ జరగనున్న దృష్ట్యా ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, న్యాయ సమ్మతంగా నిర్వహించేందుకు పోలింగ్ సజావుగా జరిగేలా, సంఘ వ్యతిరేక శక్తుల జోక్యాన్ని అరికట్టడానికి, సిఆర్.పి.సి. 144 సెక్షన్ క్రింద ఈనెల 11వ తేదీ నుండి కృష్ణా జిల్లాలో పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు నిషేధ ఆజ్ఞలు జారీ చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ డీకే బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు. దీని ప్రకారం ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడడాన్ని నిషేధించడంతోపాటు అన్ని రకాల కర్రలను తీసుకెళ్లడాన్ని నిషేధిస్తూ సెక్షన్ 144(2)



సిఆర్.పి.సి. కింద ఉత్తర్వులు జారీ చేశారు. పేలుడు ఆయుధాలు లేదా ఏదైనా ఇతర ఆయుధాలు, రాళ్లు మొదలైనవి, మొత్తం కృష్ణా జిల్లా అధికార పరిధిలోని పార్లమెంటు, ఆంధ్రప్రదేశ్ శాసనసభకు సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటుచేసిన అన్ని పోలింగ్ స్టేషన్ల వద్దకు తీసుకెళ్లడాన్ని నిషేధించడం జరిగింది. 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు బహిరంగ సభలు, ఊరేగింపులు, అన్ని రకాల ప్రచారాలు నిషేధించబడ్డాయని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ ఉత్తర్వులు కృష్ణాజిల్లాలో ఈనెల 11వ తేదీ నుండి పోలింగ్ పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున చేరికలు

**వైసీపీ నాయకులు తంగిరాల సౌమ్య సమక్షంలో టిడిపి తీర్థం**

కంచికచర్ల మే 3 మేజర్ న్యూస్: కంచికచర్ల,పరిటాల గ్రామాలు చెందిన షేక్ బుడే,అమర్లపూడి చంద్రయ్య, శ్రీపాల శెట్టి శ్రీధర్,శ్రీపాల శెట్టి సత్యనారాయణ ,జెట్టి శ్రీనివాసరావు, ఆవుల లక్ష్మీ నరసయ్య,ఆరేటి ప్రభాకర్, గుంజ పుల్లారావు, బొగ్గరపు రమేష్, పాండురంకీ శ్రీను, తాటి గోపీచంద్, సొసైటీ డైరెక్టర్ గూడవల్లి శ్రీనివాస్ గౌడ్, జల్లి సీమోను, మాదుగుల గోపి, గొల్లకృష్ణ వంశీ విరు వైసీపీ పార్టీని వీడి స్థానిక పార్టీ కార్యాలయంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో తంగిరాల సౌమ్య సమక్షంలోటిడిపిలోకి చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి తంగిరాల సౌమ్య పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ కొత్తగా చేరిన వారంతా పార్టీ విజయానికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తారత్నం గుర్రం రామకృష్ణ వేమకిషోర్ నన్నపనేని సీతారామరాజు నన్నపనేని బాబు బెజ్జం నాగరాణి టౌన్ పార్టీ అధ్యక్షుడు వేమా వెంకట్రావు గుత్త ఓంకార్ గూడవల్లి గణేష్ తాడపనేని లక్ష్మణరావు అల్లడి కోటేశ్వరరావు శేషం కనక రత్నం నగరికంటి ఏసోబు కొండూరు శరత్ బాబుజనసేన పార్టీ నాయకులు నాయిని సతీష్ తోట ఓంకార్ కొట్టారు దేవేంద్ర నంబూరు దుర్గారావు బర్రె వాసు బర్రె శంకరరావు రొంపిచర్ల శ్యాము కేబుల్ ప్రసాదు షేక్ జానీ బాజీ మస్తాన్ ఇమాంబి పఠాన్ బాజి ఖాన్ బుడ్డి సురేష్ పరల శీను జనసేన కార్యకర్త నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కూటమితోనే సాధ్యం-కాగిత శిరీష

కృత్తివెన్ను మే 3,మేజర్ న్యూస్. ప్రజా సంక్షేమం కూటమి విజయంతోనే సాధ్యమని పెడన నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ సతీమణి కాగిత శిరీష అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నిడమర్రు పంచాయతీలో తాడి వెన్ను గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అలాగే మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా జనసేన పార్టీ నుంచి వల్లభనేని బాలశౌరి పోటీ చేస్తున్నారని ఆయన గుర్తు గాజు గ్లాస్ అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు ముద్రను ఉమ్మడి అభ్యర్థులైన సైకిల్ , గాజు గ్లాస్ గుర్తులపై ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. చిన్నగొల్లపాలెం గ్రామంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థుల విజయంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఒడుగు తులసిరావు,ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, జనసేన మండల అధ్యక్షుడు పాశం నాగమల్లేశ్వరరావు, బిజెపి మండల కన్వీనర్ ఏసురాజు, నాయకులు కూనసాని చిన్న, నాగిడి చెన్నకేశవరావు, యాదమ రెడ్డి కొండ, బస్వాని బంగారు రాజు,బొర్రా ఏడుకొండలు,దాసరి బాలజేసు , పాలపర్తి ప్రకాష్, , కొక్కిలిగడ్డ పరమేశ్వర రావు,అందె పెదకాపు, కొప్పర్తి రంగారావు, సాధనాల బాబ్జీ,యాళ్ళా రాజబాబు, కరీంశెట్టి చిన్నారి,సానా రాంబాబు, బొర్రా కనకయ్య,తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## వాసవి యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

కంచికచర్ల మే 3 మేజర్ న్యూస్:గత కొద్దిరోజులుగా కంచికచర్ల ప్రాంతంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో స్థానిక వాసవి యువసేన, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదురుగా పమిడిమర్రి రాజా(శివ), షాపు వద్ద మజ్జిగ పంపిణీ చేపట్టారు. కోత్తూరి శ్రీనివాసరావు వివాహ మహోత్సవ




సందర్భంగా శుక్రవారం మజ్జిగ పంపిణీ జరిగింది. పుట్టినరోజులకి, పెళ్లిరోజులు సందర్భంగా డబ్బులు వృధాగా ఖర్చు పెట్టకుండా, ఆడంబరాలకు పోకుండా పదిమందికి ఉపయోగపడేలాగా సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషకరమని వాసవి యువసేన అధ్యక్షులు జూలూరి విశ్వనాథం అన్నారు.మండుటెండలో ప్రజలు దాహార్తిని తీర్చేందుకు ఈ మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో జూలూరు విశ్వనాథం, కొప్పు ప్రసాద్, జల్లా శీను, గుండా వెంకటేశ్వరరావు, గుండా రాము, పమిడిమర్రి పవన్, చందులూరి శ్రీకాంత్, దొడ్డా మహేష్ , వేములపల్లి ఈశ్వర్, దివ్వెల అనుదీప్, వాసవి యువసేన, ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

## ఆరు అక్రమ మట్టి ట్రాక్టర్లు సీజ్

కృత్తివెన్ను మే 3 మేజర్ న్యూస్. మండల పరిధిలోని పలు గ్రామాలలో అర్ధరాత్రి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తోలకాలు నిర్వహిస్తున్న 6 మట్టి ట్రాక్టర్లను సీజ్ చేసి ఫైన్ వేసినట్లు తాహసిల్దార్ సుందర్ సింగ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత కొన్ని రోజులుగా రాత్రిపూట మట్టి




తరలింపు జరుగుతున్నట్లు సమాచార రావడంతో గురువారం రాత్రి వీఆర్వోలను గస్తీ నిర్వహించి అక్రమంగా మట్టి తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను సీజ్ చేసి ఒక్కొక్క ట్రాక్టర్కు రూ.2 వేలు చొప్పున ఆరు ట్రాక్టర్లకు రూ.12 వేలు ఫైన్ వేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా మట్టి తోలకాల నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ, మండల స్థాయిలో కమిటీలు వేసి అనుమతులు లేకుండా మట్టితోలకాల నిర్వహిస్తున్న వారిపై చర్యలకు పూనుకున్నట్లు తహసీల్దార్ వివరించారు.

## పిఠాపురంలో పవన్ కళ్యాణ్ కి మద్దతుగా ప్రచారం

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : 2వ రోజున పిఠాపురంలో పవన్ కళ్యాణ్ కి



మద్దతుగా ప్రచారంలో దూసుకుపోతున్న రంగా అనుచరులు, రాధా రంగా మిత్రమండ రాష్ట్ర అధ్యక్షులు,జనసేన పార్టీ నాయకులు బుల్లెట్ ధర్మారావు, అతని మిత్ర బృందం ఇంటింటికి తిరిగి సినీ యాక్టర్ లతో కలిసి ప్రచారంలో ముందంజలో ఉన్నారు. పిఠాపురం మున్సిపల్ పరిధిలో 4,5,24 వార్డులలో విస్తృతంగా పర్యటించి వీ్రా. ఉదయ శ్రీనివాస్ కి, మీూా పవన్ కళ్యాణ్ కి మీ అమూల్యమైన అతి పవిత్రమైన 2 వోట్లు “గాజు గ్లాసు”గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా బుల్లెట్ ధర్మారావు తో పాటుగా రాధా రంగా మిత్రమండలి సభ్యులు బాడిగ నాంచారయ్య, నిడదవోలు శ్రీనివాసరావు, విన్నకోట సుబ్బారావు, సాయి, రాధా రాధా మిత్రమండలి కాకినాడ జిల్లా అధ్యక్షులు సలాది శ్రీనివాస బాబు, కొప్పినేని శ్రీను, పెద్దిరెడ్డి నంది బాబు, నక్క శ్రీహరి, సురేషు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చాక వారం రోజుల్లో సిపిఎస్ ను రద్దుచేసి తీరుతాం

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గన్నవరం నియోజకవర్గ ఎన్నికల సమనవ్యకర్త వెంకటేశ్వరరావు

గన్నవరం, మే 3, మేజర్ న్యూస్:తెలుగు దేశాన్ని గెలిపించుకోవడం ద్వారా అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఇటు గన్నవరం నియోజకవర్గం అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిచేలా ఓటర్లు తీర్పు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గన్నవరం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు ముద్దర బోయిన వెంకటేశ్వరరావు అన్నారు గన్నవరం నియోజకవర్గంలో గన్నవరం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు తో కలసి ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన నేపథ్యంలో లోటు బడ్జెట్ లో ఉన్నటువంటి ఆంధ్ర రాష్ట్రాన్ని రాజధాని లేకపోయినా రాజధాని నిర్మాణాన్ని చేపట్టి అభివృద్ధిలో మొదటి స్థానంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలిపారని అదే విధంగా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్గా బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపిన ఘనత యార్లగడ్డ వెంకట్రావు కు దక్కుతుందన్నారు ఈ నేపథ్యంలో రాష్ట్రం గన్నవరం నియోజకవర్గాలలో అభివృద్ధి తిరిగి గాడిన పడాలి అంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యునిగా యార్లగడ్డ వెంకట్రావును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో ఓటు అడిగే అర్హత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోల్పోయారన్నారు మద్యనిషేధం చేసిన అనంతరమే మీ వద్దకు వచ్చి ఓటు అడుగుతాను అన్న జగన్మోహన్ రెడ్డి ఆ హామీని



ఎందుకు నెరవేర్చాలేదు అన్నారు ప్రభుత్వ దుకాణాల పేరుతో లెక్కా పత్రం లేకుండా నకిలీ మద్యాన్ని అమ్మి ఈ ప్రభుత్వం పెద్దలు పేదల సొమ్మును దోచుకున్నారన్నారు నకిలీ మద్యం బారినపడి అనేకమంది మృత్యువాత పడ్డారని మధ్య నిషేధం చేసి తీరతానని నమ్మించి ఓట్లు వేయించుకున్న జగన్మోహన్ రెడ్డికి ఆడబిడ్డల ఉసురు తగలక మారదున్నారు అదేవిధంగా అధికారంలోకి వచ్చాక వారం రోజుల్లో సిపిఎస్ ను రద్దుచేసి తీరుతాం రాసి పెట్టుకోండి అన్న జగన్ రెడ్డి అయిదు సంవత్సరాలు గడిచిన సిపిఎస్ ను ఎందుకు రద్దు చేయలేదో అని ప్రభుత్వ ఉద్యోగులు అడుగుతుంటే వారిని పోలీసుల అండతో కర్కసక్యంగా అణచివేసి నియంతగా మారాడు అన్నారు మరోసారి ఈ నియంతకు అధికారం ఇస్తే రాష్ట్రంలో ప్రజల ఆస్తులకు కనీస భద్రత ఉండదన్నారు అందుకు ప్రత్యక్ష ఉదాహరణ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి తీసుకువచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్టర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిల్ ఆక్ట్ ను రద్దు చేసి తీరతానని తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ ఉండాలంటే రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేసుకోవడం గన్నవరం నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడపాలంటే వెంకట్రావును శాసనసభ్యునిగా మరియు మచిలీపట్నం పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి బాలశౌరి ని ఎన్నుకుని తీరాలన్నారు ఇక్కడ శాసనసభ్యుడు వంశి అభివృద్ధి కోసమే తాను పార్టీ మారుతున్నానని చెప్పారని ఈ ఐదు సంవత్సరాల లో ఆయన ఏ అభివృద్ధి సాధించారు అర్థం కావడం లేదన్నారు. అది గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి లేక ఆయన వ్యక్తిగత అభివృద్దా గన్నవరం నియోజకవర్గ ప్రజలకు చెప్పాలన్నారు.

# అపూర్వ ఆదరణతో టిడిపి ఎన్నికల ప్రచారం

మైలవరం, మేజర్న్యూస్: మైలవరం మండలంలోని అనంతవరం, మరుసుమల్లి గ్రామాల్లో తీవ్రమైన ఎండను సైతం లెక్కచేయకుండా శుక్రవారం ఎన్డీఏ బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాద్ (చిన్ని) మాజీ మంత్రి జవహర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి జరగాలంటే బిజెపి జనసేన పార్టీలు బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నుంచి అక్కల గాంధీ కూడా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి

# అబ్దుల్ మతీన్ విస్తృత ప్రచారం

మచిలీపట్నం, మేజర్న్యూస్ : మచిలీపట్నం శుక్రవారం ప్రార్థనల సందర్భంగా జవారుపేట హాష్మిరజా మసీదు' పరాసుపేట మస్జిదె అహ్లెహదీస్ సుకర్లాబాద్ పోలీస్ లైన్ మస్జిద్ తదితర ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి అబ్దుల్ మతీన్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ మళ్లీ మూడవసారి కేంద్రంలో మోడీ గెలిస్తే



సిఎఎ ఎన్అర్సీ అమలు చేస్తారని రాష్ట్రంలో ఉన్న పాలక ప్రతిపక్ష పార్టీలు వైసిపి టిడిపి కూడా మోడీకి మద్దతు ఇచ్చే పూర్తి అవకాశాలు ఉన్నాయన్నారు. గతంలో 2019 ఎన్ఆర్సి బిల్లును మోడీ ప్రవేశపెట్టినప్పుడు జగన్ చంద్రబాబు పోటీపడి ఆ బిల్లుకు మద్దతు ఇచ్చాయని కానీ కాంగ్రెస్ పార్టీ గాని సిపిఐ సిపిఎం తీవ్రంగా వ్యతిరేకించాయని ప్రజలందరూ ఆలోచన చేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో లౌకిక పార్టీలైన ఇండియా కూటమి సిపిఐ సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అబ్దుల్ మతీన్ అను నన్ను మరియు పార్లమెంటుకు గొల్లు కృష్ణ ని రెండు ఓట్లను హస్తం గుర్తుకు వేసి అఖండ ఘనవిజయం చేకూర్చమని కోరారు.

# అభివృద్ధి కి ఓటు వేయండి..సమర్థులకు పట్టం కట్టండి

### పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు

కంచికచర్ల మే 3 మేజర్ న్యూస్ అభివృద్ధికి ఓటెయ్యండి సమర్థులకు పట్టం కట్టండి అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం ప్రజల వద్దకు దూసుకెళ్తోంది పట్టణ వైసిపి అధ్యక్షులు ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు శుక్రవారం స్థానిక ఐదో వార్డులో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందలన్న, తెల్లవారుజామునే ఇంటికి పెన్షన్ రావాలన్నా,సచివాలయం,వాలింటీరీ వ్యవస్థ ఉండాలన్న ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి మరోసారి డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, కేశినేని నాని లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు . స్థానిక ప్రభాకర్ హాస్పిటల్ రోడ్డు యాదవుల బజార్ లలో మొండితోక కేశినేని నాని ల విజయాన్ని కాంక్షిస్తూ, ఓట్లు అభ్యర్థిస్తు ఎన్నికల ప్రచారాని నిర్వహించారు.
గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పాలన ప్రజల ముంగిటకు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కింది అన్నారు. 2014 ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన చంద్రబాబు అధికారం చేపట్టాక వాటిని అమలు చేయకుండా ప్రజలను నిండా ముంచారన్నారు. ఇప్పుడు మళ్లీ సూపర్ సిక్స్ అంటూ ప్రజలను మోసం చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడని అలాంటి వాటిని నమ్మొద్దని ప్రజలకు సూచించారు. అలాగే నందిగామ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మన డాక్టర్ మొండితోక జగన్మోహనరావును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గతంలో గ్రామాలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగిందని తెలియజేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఎంపీ అభ్యర్థిగా కేశినేని నాని ని, ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు బండారుపల్లి నాగపుష్పలీల, మాడుగుల మధు, మార్కెటింగ్ యార్డ్ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, షేక్ రజీమ్, లకడపాటి నాగేశ్వరరావు, సత్తార్,తుల్లా, దేవరకొండ గురవయ్య నారిశెట్టి శ్రీను మురిమురి పాండురంగారావు ఉప్పు స్వామి, గ్రంధి ప్రసాద్,ఆకుల రామారావు,దేవిరెడ్డి విఘ్నేశ్వరరావు దేవిరెడ్డి శ్రీనివాసరావు,324,దేవిరెడ్డి లక్ష్మీనారాయణ, దేవి రెడ్డి శ్రీనివాసరావు, దాదె బుచ్చిబాబు యర్రంశెట్టి బాలయ్య, బడేటి మల్లీ, బారు శ్రీనివాసరావు, బర్రె శంకరావు, తంగిరాల సుజినీప్రజా ప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి కు ఓటు వేస్తే

# విజయవాడ తూర్పు నియోజకవర్గం నాశనమే

### అవినాష్ సోదరీ క్రాంతి

విజయవాడ తూర్పు , మేజర్న్యూస్: రాష్ట్రం లో టిడిపి పార్టీ అధికారం లోకి వస్తే రాష్టం తో పాటు, విజయవాడ తూర్పు నియోజకవర్గం కూడా నాశనమే అని దేవినేని అవినాశ్ సోదరీ క్రాంతి అన్నారు.శుక్రవారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని 14వ డివిజన్,విజయ హాస్పిటల్ రోడ్,తోట వారి స్ట్రీట్,టవర్ లిబే రోడ్ ప్రాంతాలలో దేవినేని క్రాంతి, కేశినేని హైమ, డివిజన్,పశువుల హాస్పిటల్ రోడ్,పోలీస్ కోర్టర్స్ రోడ్ ప్రాంతాలలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటి ఇంటి తిరిగి తూర్పు నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను మ్యానిఫెస్టో కరపత్రాలు అందించి, తమ అమూల్య ఓటు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ చింతల సాంబశివరావు, మరియు డివిజన్ అధ్యక్షులు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# గ్రామాలను చుట్టేస్తున్న తెదేపా అభ్యర్థి వసంత కృష్ణప్రసాదు

### అపూర్వమైన ఆదరణతో కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం

మైలవరం, మేజర్ న్యూస్:వేసవి ఎండలు మండిపోతున్నాయి. పది దాటితే



వాతావరణం నిప్పుల కొలిమిలా తయారవుతోంది. 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు కూడా ప్రజల చల్లని దీవెనల ముందు చిన్నబోతున్నాయి. ఎండలను లెక్క చేయకుండా మైలవరం నియోజకవర్గ తెదేపా కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గారు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. వడగాలులు సైతం లెక్కచేయకుండా సుడిగాలి పర్యటనలతో గ్రామాలను చుట్టేస్తున్నారు. అపూర్వమైన ప్రజాదరణతో ఆయన ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది.మైలవరం మండలంలోని మర్సుమల్లి, పొందుగల, అనంతవరం గ్రామాల్లో ఎమ్మెల్యే కేపి గారు శుక్రవారం పర్యటించారు. భగభగమని మండే ఎండల్లో నడుస్తూ ర్యాలీ చేశారు, మళ్లీ మంచిరోజులు వచ్చేస్తున్నాయన్నారు. మళ్లీ చంద్రబాబు గారు సిఎం అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని గడగడపకు వెళ్లి, స్వేదాన్ని చిందిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ, జనసేన, టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మైలవరం యోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలను నా జీవితంలో మరువలేను

**-సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను - ఎంపీగా కేశినేని శివనాథ్ (చిన్ని)ని గెలిపించాలని విజ్ఞప్తి.**

-నా జీవన ప్రయాణమంత మైలవరం నియోజకవర్గ ప్రజలతోనే సాగుతుంది

మైలవరం, మేజర్ న్యూస్:మైలవరం నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలను నా జీవితంలో మరువలేనని తెదేపా కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు.మైలవరం మండలం మర్సుమల్లి గ్రామంలో ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీమంత్రి కొత్తపల్లి జవహర్ గారు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) కూడా పాల్గొన్నారు.తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి రాకపోతే సంక్షేమ



పథకాలన్నీ రద్దవుతాయని చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. మహాకూటమి అధికారంలోకి వస్తేనే పేదలకు ఎక్కువ లబ్ధి కలుగుతుందన్నారు.

మద్యం, ఇసుక ధరలు విపరీతంగా పెంచారన్నారు. నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన చెందారు. ఒక చేత్తో



రూ.1వంద ఇచ్చి మరో చేత్తో రూ.1 వెయ్యి దోచేస్తున్న జగన్మోహన్ రెడ్డి గారి మాయ మాటలకు మోసపోవద్దని తెలిపారు.ముఖ్యంగా ఏపీ రాజధాని అమరావతిని సర్వనాశనం చేశారని, చింతలపూడి ఎత్తిపోతల పథకానికి నిధులు ఇవ్వలేదన్నారు. ముఖ్యంగా మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఒక రూపాయి కూడా నిధులు ఇవ్వలేదన్నారు.ఎన్డీఏ ప్రభుత్వంలో కూడా తాను ప్రజలతో కలిసే నడుస్తా, ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.ప్రజలు చేయవలసిందిగా ఒక్కటే చంద్రబాబు నాయుడు గారికి మద్దతుగా నిలుస్తు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. మహాకూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీలతో గెలిపించాలని కోరారు. మహాకూటమి కార్యాలయాన్ని ప్రారంభించారు. బీజేపీ, జనసేన, టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అతుల్ కుమార్ అంజన్ మృతి రైతు లోకానికి తీరని లోటు

**రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ**

చల్లపల్లి మేజర్ న్యూస్:ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మృతి రైతు లోకానికి తీరనిలోటని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ నివాళులర్పించారు. కృష్ణాజిల్లా చల్లపల్లి లోని చండరాజేశ్వరరావు వికాస్ కేంద్రంలో అతుల్ కుమార్ అంజన్ సంతాప సభ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ అతుల్ కుమార్ అంజన్ఏఐఎస్ఎఫ్ లక్నో యూనివర్సిటీ ఛైర్మన్ గా, ఎస్ ఎఫ్ కు ఉత్తరప్రదేశ్ ప్రధాన కార్యదర్శి గా, ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడి గా, ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి గా, సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు గా అనేక దశాబ్దాలు భారత కమ్యూనిస్టు పార్టీ కి



సేవలందించిన మహా నీయుడని కొనియాడారు. క్రింద స్థాయి కార్యకర్తలతో కలిసి పోయే విలక్షణమైన లక్షణ మున్నా మనిషన్నారు. రైతుకు గిట్టుబాటు ధర సాధించడం కోసం సాగిన ఉద్యమాలలో ముఖ్య భూమిక పోషించారని పేర్కొన్నారు. స్వామినాథన్ కమిషన్ కమిటీ సభ్యుడిగా పనిచేసారు. సిఫార్సును అమలుపరిచేందుకు కేంద్ర ప్రభు త్వంపై అనేక ఉద్యమాలు సాగించారని గుర్తు చేశారు. రైతు బంధువుడు అతుల్ కుమార్ అంజన్ మృతి రైతు లోకానికి తీరని లోటు అన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, రైతు సంఘం నాయకులు వేమూరి రత్నగిరి రావు, మాలేంపాటి కోటేశ్వం౯రావు, కొర్రపాటి ముఖర్జీ, కొల్లూరు శ్రీధర్, నక్క శ్రీనివాసరావు, సిద్దా బత్తుల బాలయ్య, చంద్ర సుబ్బారావు, మల్లు పెద్ది రాజా , ఆర్ఎంపి శేషు తదితరులు పాల్గొన్నారు.

# వీరులపాడు మండలంలో ఉధృతంగా కూటమి అభ్యర్థి ప్రచారం

నందిగామ, మే 3, మేజర్న్యూస్: వీర్లపాడు మండలంలో పలుచోట్ల విభిన్న వర్గాలతో ఆత్మీయ సమావేశాలు,కార్యకర్తలకు కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య దిశానిర్దేశం చేశారు.నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థుల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. ఒకవైపు ఇంటింటి ప్రచారం, మరోవైపు వైసీపీని వీడి పార్టీలోకి భారీగా వస్తున్న శ్రేణులకు కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య సాదర స్వాగతాలు, ఇంకోవైపు కార్యకర్తలతోనూ, వివిధ సామాజికవర్గాలతోనూ ఆత్మీయ సమావేశాలు ఊపందుకున్నాయి.శుక్రవారం



వీరులపాడు మండలంలో జగన్నాధపురం, నర్సింహారావుపాలెం, పొన్నవరం, జమ్మవరం, బోడవాడ, గోకరాజుపల్లి గ్రామాల్లో తంగిరాల సౌమ్య విస్తృత ప్రచారం నిర్వహించారు.నియోకవర్గ వ్యాప్తంగా కూటమి అభ్యర్థులు తమ పరిధిలో విభిన్న కార్యక్రమాల్లో చేపడుతున్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ ఐదేళ్ల అరాచకం, అవినీతి పాలన, రాష్ట్ర భవిష్యత్-చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం, ఆయావర్గాల సంక్షేమానికి టీడీపీ కూటమి ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు.అదే



సమయంలో ఆయా ప్రాంతాల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తీసుకోవాల్సిన చర్యలపై తంగిరాల సౌమ్య కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారు. టీడీపీ కూటమిలోని జనసేన, బీజేపీ శ్రేణులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# ఓటుకు నోటు దొంగను తరిమి వేద్దాం

**దేవినేని సుధీర**

విజయవాడ కృష్ణలంక, మేజర్న్యూస్ :రాష్ట్రం లో తప్పుడు మ్యాన్ పేస్టు తో ,ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న ఓటుకు నోటు కేసులో ఉన్న దొంగ చంద్ర బాబు ను రాష్ట్రం నుండి తరిమి వేద్దాం దేవినేని సుధీర ప్రజలకు



పిలుపు నిచ్చారు. శుక్రవారం తూర్పు నియోజకవర్గ పరిధిలోని లబ్బీపేట 19 వ డివిజన్ లోనీ పశువుల హాస్పిటల్ రోడ్,పోలీస్ కోర్టర్స్ రోడ్ ప్రాంతాలలో దేవినేని సుధీర వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటి ఇంటి తిరిగి తూర్పు నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను మ్యానిఫెస్టో కరపత్రాలు అందించి,ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ రహేన నాహీద్ మరియు డివిజన్ అధ్యక్షులు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన క్రైస్తవ సహాయ మాత స్వర్ణ జాబిలి మహోత్సవాలు

మైలవరం, మేజర్న్యూస్:మైలవరం ఆర్సీఎం చర్చి వద్ద శుక్రవారం ఘనంగా ప్రారంభమైన క్రైస్తవ సహాయ మాత స్వర్ణ జాబిలి మహోత్సవాలు. తొలి రోజు చర్చి వద్ద స్వస్థత ఆరాధన మహోత్సవం దివ్య బలి పూజ కార్యక్రమాలను ముఖ్యఅతిథి పాస్టర్ బి జాన్ పీటర్ ప్రారంభించి ప్రసంగించారు. ఏసుక్రీస్తు కుమారుడైన ప్రభు వరాలు తల్లి సహాయ మాత ఆదరణ ప్రజలపై ఉండాలని కోరారు. పాస్టర్ అనిల్ ఫ్రాన్సిస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం చుట్టుపక్క గ్రామాలు నుండి ప్రచారకర్తలు, లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ సిస్టర్స్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం 500 మంది ప్రేమతో విందు మీడియా కోఆర్డినేటర్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

## సమగ్ర భూ హక్కు చట్టం భూమిపై యజమానికి పూర్తి హక్కు కల్పిస్తుంది

**యువ న్యాయవాది కాగిత క్రాంతిశ్రీ**

మచిలీపట్నం, మేజర్న్యూస్ : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై లేని పోని అపోహలు తెలుగుదేశం, జనసేన పార్టీలు ప్రచారం చేస్తున్నాయని ఈ చట్టం భూ యజమానులకు భూమిపై పూర్తి హక్కు కల్పిస్తుందని జిల్లా కోర్టు యువ న్యాయవాది కాగిత క్రాంతి శ్రీ అన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో లో ఈ చట్టాన్ని రద్దు చేస్తామని పొందు పరిచారు. పార్లమెంట్ లో ఎన్డిఏ ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని ఎన్డిఏ భాగస్వామ్య పార్టీలు తెలుగు దేశం, జనసేన ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో లో రద్దు చేస్తామని చెప్పడం హాస్యాస్పదం అని అన్నారు. ఇది భూ యజమానికి భూమిపై సర్వ హక్కులు కల్పించే చట్టమని, దీనిపై ప్రజలు అపోహలకు లోను కావొద్దని విజ్ఞప్తి చేశారు. దేశంలోని 12 రాష్ట్రాలు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను అమలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో భూములకు సంబంధించి 30కిపైగా రికార్డులున్నాయి. అయితే ఈ రికార్డుల్లో పేరున్నా, వేరే వ్యక్తులు




భూమి తమదని కోర్టు కి వెళ్లే అవకాశం ఉంది. కానీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ఇలాంటి వివాదాలకు తావు లేకుండా భూమి యజమానులకు భూమిపై పూర్తి హక్కు వస్తుందని అన్నారు. ఈ చట్టం అమల్లోకి వస్తే ఎవరైనా భూ రికార్డుల్లో మార్పులు చేయాలని భావిస్తే, వెంటనే ప్రభుత్వానికి సమాచారం అందుతుందనీ దీంతో తప్పులు జరిగేందుకు అవకాశం ఉండదన్నారు. 2019 మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను 90శాతం పైగా అమలు చేసి చేయగలిగింది మాత్రమే చెప్పి, చెప్పింది చెప్పినట్లు చేసి చూపించిన నిఖార్సయిన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏనాడూ పేదలకు మంచి చేయాలనే ఆలోచన చేయని విజనరీ బాబు అనీ, మోసపూరిత హామీలతో మాయఫెస్టో(మేనిఫెస్టో)ని విడుదల చేసిన నాయకులు బాబు ఒ కో అని యువ న్యాయవాది క్రాంతిశ్రీ ఎద్దేవా చేసారు.

# దోపిడీ పార్టీలకు, ప్రజలకు మధ్య ఎన్నికల యుద్ధం జరుగుతోంది

**కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింతా సంజీవరెడ్డి**

గన్నవరం, మే 3, మేజర్ న్యూస్:దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో ఒక విచిత్ర పరిస్థితి నెలకొందనీ, రాష్ట్రంలో బాహాబాహీగా తలపడుతున్న ప్రధాన పార్టీలు రెండూ ఆచరణలో బి.జె.పి.కి కొమ్ముకాస్తున్నాయని మళ్లీ మళ్లీ జనం మోసపోకూడదని కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింతా సంజీవరెడ్డి అన్నారు.

ఇండియా వేదిక, సిపిఐ కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం గన్నవరం నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు, మచిలీపట్నం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గొల్లు కృష్ణలకు ఈ ఎన్నికల్లో ప్రజలు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...ప్రజల మీద ఎడాపెడా దాడిచేస్తున్న బి.జె.పి.కి కుడి ఎడమలుగా టిడిపి వైసిపి నిలబడ్డాయన్నారు. నిజానికి ఈ ఎన్నికల యుద్ధం వై.ఎస్.ఆర్.సి.పి.కి, టి.డి.పి. – జనసేనకీ మధ్య కాదనీ ఆ పార్టీలకూ, ప్రజలకూ మధ్య జరిగే యుద్ధం అన్నారు. పదేళ్లుగా ఈ రాష్ట్రాన్ని పాలించిన టి.డి.పి, వై.సి.పి విభజన చట్టం లోని హామీలను అమలు చేయించుకోడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ఏనాడూ నిలదీయలేదని చెప్పారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన, చేస్తున్న తీవ్ర అన్యాయాన్ని ఏనాడూ నామమాత్రంగానూ ప్రశ్నించలేదన్నారు. మోడీ ప్రాపకం కోసమే పోటీపడ్డాయన్నారు. ఈ పదేళ్లుగా రాష్ట్రానికీ ప్రజలకు తీరని అన్యాయం జరుగుతూనే ఉందని తెలిపారు. ఆ పార్టీలు రాష్ట్రంలో ఒకదాని మీద ఒకటి దుమ్మెత్తిపోసుకుంటూ ప్రజలు తాము బి.జె.పి.తో ప్రత్యక్షంగా, పరోక్షంగా లాలూచీ పడుతున్న అసలు వాస్తవాన్ని గమనించకూడదని తెగ తాపత్రయపడుతున్నాయని వివరించారు. ఈ ముసుగు తొలగించకపోతే ఈ ఎన్నికల్లో రాష్ట్రం, ప్రజలు దారుణంగా మరోసారి ఓడిపోతారని పేర్కొన్నారు. ప్రజల మీద భారాలు, అణచివేత మరింతగా కొనసాగుతూనే ఉంటాయని, భారత ప్రజాస్వామ్యానికి అత్యంత సవాలుగా ఉన్న నయవంచన బి.జె.పి.కి ఈ పార్టీలు కొమ్ము కాస్తున్నాయని చెప్పారు.. ఈ పరిస్థితుల్లో



బి.జె.పి.నీ దానికి తోడుగా ఉన్న శక్తులనూ ఓడించి, ప్రజల తరపున నికరంగా నిలబడే ఇండియా వేదిక పార్టీలను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజల మీద ఉందన్నారు. బి.జె.పి. నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ పది సంవత్సరాల్లో మన రాష్ట్రానికి చేసిన ద్రోహం అంతా ఇంతా కాదన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇప్పటివరకూ ఏ కేంద్ర ప్రభుత్వమూ చేయనంత ద్రోహం బి.జె.పి. ప్రభుత్వం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిందన్నారు. బి.జె.పి. చేసిన దారుణ ద్రోహాల్ని నిలదీయల్సింది పోయి వై.సి.పి.బీ టి.డి.పి., జనసేన పార్టీలు దానితోనే కలసి కొమ్మకు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ విధంగా ప్రజల్ని దారుణంగా మోసం చేస్తున్న ఈ పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కేంద్రంలో తిష్టవేసిన నిరంకుశ బిజెపిని గద్దె దించాలనీ, ప్రజల తరపున నికరంగా, నిజాయితీగా పాటుపడుతున్న ప్రత్యామ్నాయ శక్తుల్ని గెలిపించుకోవడానికి ప్రజలు తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

# టిడిపి అభ్యర్థులను కృష్ణనది లో కలిపేద్దాం

**వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్**

విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్:విజయవాడ తూర్పు నియోజకవర్గం లో ఎన్నికల వచ్చాయి.మరోసారి పేద ప్రజలను మోసం చేసేందుకు రాష్ట్ర లో చంద్ర బాబు,



విజయవాడ తూర్పు లో గద్దె రామ్మోహన్ సిద్ధమయ్యారు. ఓటు కోసం వచ్చే గద్దె రామ్మోహన్ కు పదేళ్ళలో ఏమి చేశాహెూ అని ప్రశ్నించి తగిన బుద్ధి చెప్పాలని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ అన్నారు.విజయవాడ తూర్పు నియోజకవర్గం లో రామలింగేశ్వర నగర్ లో అవినాష్ , డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ళ చల్లా రావు తో కలసి15 వ డివిజన్ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి మంగళా హారతుల తో స్వాగతం పలికారు.అనంతరం అవినాష్ ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేస్తూ తమ అమూల్య ఓటు ఫ్యాన్ గుర్తు పై వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ, రాష్టం లో టిడిపి తప్పుడు మ్యాన్ పెస్టో తో అమలు కానీ అబద్ధపు మాటల తో ప్రజల వద్దకు వచ్చే టిడిపి పార్టీని, నాయకులను మరి ముఖ్యంగా షో రాజకీయాలు చేసే గద్దె రామ్మోహన్ ఓట్ల సునామీ తో కృష్ణ నది లో కలిపెద్దం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో గుమ్మడి విజయకుమార్, వెంకట రెడ్డి,ఆకుల బాలజీ, చిన్న, సత్యనారాయణ, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయవాదులు జగన్‌కు అండగా ఉండాలి

విజయవాడ,మేజర్న్యూస్:రాష్ట్రానికి ఎంతో మేలు చేసే విధంగా అద్భుతమైన పరిపాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి న్యాయవాదు లందరూ అండగా ఉండాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఆసిఫ్‌గారు అన్నారు.బెజవాడ బార్ అసోసియేషన్ ప్రాంగణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు షేక్ ఆసిఫ్‌గారు, వెలంపల్లి శ్రీనివాసరావుగారు, దేవినేని అవినాష్ గార్లకు మద్దతుగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆసిఫ్‌గారు మాట్లాడుతూ రాష్ట్రంలో గొప్ప సంస్కరణలకు శ్రీకారం చుట్టి పరిపాలనలో అద్భుతమైన మార్పులను తీసుకొచ్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ద్వారా పాలనను ప్రజలకు చేరువు చేసిన గొప్ప దార్శనిక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.%–%విద్యా, వైద్య రంగాల్లో తమ ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులు ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు.%–%ప్రధానంగా సంక్షేమం, అభివృద్ధి అంశాల్లో తమ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అద్భుతమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నారన్నారు.యువ న్యాయవాదులకు సైతం సంక్షేమ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. బి బి ఏ. ప్రెసిడెంట్. కొత్త చంద్రమౌళి గారు. జనరల్ సెక్రటరీ. అరిగళ్ళ రాజా. వైయస్సార్సీపి లీగల్ సెల్ రాష్ట్రఉపాధ్యక్షులుపిల్లా రవి. నరహరిశెట్టి శ్రీహరి. సత్యనారాయణ రెడ్డి.బూసి సతీష్.బసవ రెడ్డి.విట్టల్ రావు.జ్యోతి. తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



**సీఎం జగన్‌కి వస్తున్న ఆదరణ చూసి**

# మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న కూటమి నేతలు

**ఎమ్మెల్యే కొడాలి నాని**

గుడివాడ, మేజర్న్యూస్:ఎమ్మెల్యే కొడాలి నాని 36 వ రోజు ఎన్నికల ప్రచారం జననీరాజనాల మధ్య విజయవంతంగా ముగిసింది. గుడివాడ రూరల్ మండలంలో రామనపూడి, చిరిచింతల, నూజెల్ల గ్రామాల్లో ఉదయం ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నాని....సాయంత్రం చిన్న ఎరుకపాడు, బిళ్లపాడు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ గ్రామాన వైఎస్ఆర్సిపి శ్రేణులు.... గ్రామస్థులు ఎమ్మెల్యే నానీకు ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో వందలాది మంది తరలివచ్చి ఎమ్మెల్యే కొడాలి నానిను తమ గ్రామాల్లో పూల వర్షంతో నడిపించారు. మీ ఊరికి మంచి జరిగితేనే జగనన్నను ఆశీర్వదించండి.. మా పాలనలో మార్పు కనపడితే మద్దతు ఇవ్వండని ప్రజానీకానికి ఎమ్మెల్యే నాని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా గ్రామాల్లోని వివిధ వర్గాల ప్రజలతో మమేకమవుతూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై నొక్కాలంటూ ప్రజానీకాన్ని అభ్యర్థిస్తూ ఎమ్మెల్యే కొడాలి నాని తన ప్రచారాన్ని కొనసాగించారు. గ్రామ గ్రామాన వైఎస్ఆర్సిపి శ్రేణులు..... అభిమానులు వివిధ రూపాల్లో ఎమ్మెల్యే కొడాలి నాని పై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకుంటున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా చూడాలని ఆయన కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేసి గుడివాడలో తనకు, రాష్ట్రంలో జగన్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు.. పేదలకు మంచి జరగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. జగనన్న హయాంలోనే గ్రామాల్లో వాటర్ ట్యాంకులు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. కొన్ని ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న పనులను అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే పూర్తి చేస్తామని కొడాలి నాని తెలియజేశారు సంక్షేమ పాలనతో మీ అందరి జీవితాల్లో వెలుగులు నింపిన జగనన్న రుణాన్ని 13 తేదీన జరిగే ఎన్నికల్లో ఓట్లు వేసి తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. కల్లబొల్లి హామీలు ఇచ్చి అధికారంలోకి రావాలనుకుంటున్న వారిని ప్రజలు ఓడించాలని ఎమ్మెల్యే కొడాలి నాని కోరారు.సీఎం జగన్ మోహన్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేయాలని కూటమి నేతలు చూస్తున్నారన్నారు. బీజేపీతో తాను కలిశానంటే ఐదు కోట్ల ప్రజల శ్రేయస్సు,



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమేనని చంద్రబాబు చెప్పడంపై కొడాలి నాని కౌంటర్ వేశారు. మొన్నటి వరకు ముగ్గురు ఫోటోలతో ప్రచారం చేసిన చంద్రబాబు మేనిఫెస్టో విడుదల చేసే సమయానికి కేవలం పవన్, చంద్రబాబు ఫోటోలు మాత్రమే ఉన్నాయని ఎద్దేవా చేశారు. కూటమి నేతలు మేనిఫెస్టో పేరుతో మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.ఎన్నికల ప్రచారంలో కృష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, గుడివాడ రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ మట్ట నాగమణి జాన్ విక్టర్, జడ్పిటిసి గొళ్ల రామకృష్ణ, ఎంపీపీ గద్దె పుష్పరాణి, వైస్ ఎంపీపీ బట్టు నాగమల్లేశ్వరి, ఎంపీటీసీలు చుక్కా నాగలక్ష్మి, గుంజ వంశీధర్, సింగవరపు ఝాన్సీ రాణి, గుడివాడ మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసెఫ్, సర్పంచులు మేగడ మురళీధర్, తోట వీరరామయ్య, పఠాన్ గోస్లా, మేడేపల్లి ప్రభాకర్ రావు, ఇస్సా కృష్ణమూర్తి, వెలగలేటి రమ్య, లిగుడివాడ నియోజకవర్గం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులులి మాజీ జడ్పిటిసి చిన్ని దుర్గాప్రసాద్, జోగి సాములు, బుజ్జి, మీగడ రామరాజు, మీగడ కృష్ణ, ఉపద్రుష్ట రాంబాబు, వట్టెం చిట్టిబాబు, చుక్క నాగరాజు, మెండ కిరణ్, నిమ్మగడ్డ నాగాంజనేయులు, బొడ్డు గ్రేస్ సుందరం, జుజ్జువరపు సోనీ, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు తోట వెంకాయమ్మ, %రూఎ౩% డైరెక్ట్ చందనపల్లి సుందర రావు, మాజీ సర్పంచ్ సింగవరపు సుబ్బారావు, బూత్ కమిటీ ఇంచార్జి బుడిమెల్లి వినోద్, పిల్లి బెనర్జీ, సురపనేని కళ్యాణ్, డొక్కు రాంబాబు, మేకల సత్యనారాయణ, ఏలేటి ఆగస్టు, లోయ రాజేష్, గుడివాడ ప్రభాకర్,గిరి బాబాయ్, తోట రాజేష్, ఘంటా సురేష్, నల్లమోతు జగదీష్, చుండూరి శేఖర్, గుడ్లవల్లేరు మండల యువజన విభాగ అధ్యక్షుడు గుదే రవి, చుండి బావి, పుల్లేటికుర్తి కృష్ణ, నీరుడు ప్రసాద్, క్రేన్ బాబి, అబ్దుల్ రజాక్, కర్రే నాని, కర్రే చిన్ని, చింతాడి నాగూర్, ఘంటా శ్రీను,నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, , గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# ముఠా కార్మికులతో మాటామంతి

విజయవాడపశ్చిమ , మేజర్ న్యూస్:ముఠా కార్మికులతో మాటామంతి కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ , నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తో ఎంపీ కేశినేని నాని కుమార్తె కేశినేని శ్వేత ఆసిఫ్ గారు మాట్లాడుతూ..రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకి కార్మికులే వెన్నుముఖ అని, కార్మికుల పక్షపాతి సీఎం జగన్ మోహన్ రెడ్డి గారని, బడుగు బలహీన వర్గాల ఉన్నతికి నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టోతో సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే



తీసుకువచ్చిన ఘనత జగన్ గారిదన్నారు జరగబోవు ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతుగా అండగా ఉంటారని మీ అందరి మద్దతుతో ఎన్నికల్లో గెలిచి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, ప్రతీ సమస్యకు తనదైన పరిష్కారం చూపి, అండగా ఉండే ఎంపీ కేశినేని నాని గారికి, ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ గారికి "ఫ్యాన్" గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు .ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల నాయకులు,వైయస్సార్సీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దౌర్భాగ్యపు జగన్ పాలన అంతం కావాలి..

**-ప్రజా సంక్షేమం ఎన్డీయే కూటమితోనే సాధ్యం**

**-కేశినేని శ్రీదేవి**

**-19వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

విజయవాడ : రాష్ట్రాన్ని సర్వనాశనం చేయటానికి, ప్రజలను దోచుకు తినడానికి ఏ ముఖ్యమంత్రి ఆలోచించని విధంగా జగన్ ఆలోచించాడు. చెత్తపై పన్ను విధించిన దుర్మార్గపు దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి. అమరావతి నిర్మాణం నిలిపి వేసి, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయకుండా, నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశాలు చూపించకుండా ప్రజల భూములు, పొలాలు లాక్కోవటానికి ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టం తెచ్చిన సైకో ఈ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి..ఈ దౌర్భాగ్యపు పాలనకు అంతం పలకాలని కేశినేని శ్రీదేవి అన్నారు. బిజెపి, జనసేన బలపరిచిన విజయవాడ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ గారు, తూర్పు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి గద్దె రామ్మోహన్ గార్ల విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం కేశినేని శివనాథ్ సోదరి కేశినేని శ్రీదేవి 19వ డివిజన్ ఫకీర్ గూడెం ప్రాంతంలో



ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. అధికారంలోకి రాగానే చంద్రబాబు అమలు చేయబోయే సంక్షేమ పథకాలతో మహిళలకు జరగబోయే మేలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేశినేని శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికం, నిరుద్యోగం పెరిగిందన్నారు.రాష్ట్ర ప్రగతి కోసం కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలోకి రావడం అవసరం అన్నారు. దేశంలో ఇతర ప్రాంతాలతో సమానంగా రాష్ట్రం ముందుకు వెళ్లాలంటే ఎన్డీయే కూటమితోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉష రాణి, టిడిపి డివిజన్ ప్రెసిడెంట్ భాగం సాయి ప్రసాద్, జనసేన పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ వాటాల హరిప్రసాద్, జనసేన పార్టీ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తోటా యుగంధర్, బిజెపి నాయకులు కంచర్ల శీను, కొల్లికొండ నాని, నామాల జ్యోతి, విజయశాంతి ల తో పాటు బిజెపి జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతతత్వ బిజెపికి కొమ్ము కాస్తున్న మైనారిటీ ద్రోహులారా ఖబడ్దార్

**జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్**

విజయవాడ పశ్చిమం, మేజర్ న్యూస్:పశ్చిమంలో అన్నదమ్ముల వలే జీవిస్తున్న హిందూ ముస్లిం సోదరుల మధ్యమత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న మతతత్వ బిజెపికి చిల్లర పెంకుల కోసం సుజనా చౌదరికి కొమ్ముకాస్తున్న కొంతమంది మైనారిటీ ద్రోహులు తీరుపై ఈరోజు జరిగిన మైనారిటీ నాయకుల సమావేశంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్ ఆగ్రహం వ్యక్తంచేశారు.తమ పాలనలో మైనారిటీలను ఆర్థికంగా,సామాజికంగా,రాజకీయంగా అణగదొక్కిన టిడిపి నాయకులు ఇవ్వాళ మైనారిటీలను దేశవ్యాప్తంగా ఊచకోత కోస్తున్న బిజెపికి మద్దతుగా మాట్లాడటం సిగ్గుచేటని గౌస్ మొహిద్దీన్ విమర్శించారు.టిడిపి హయాంలో ఒక్క మైనారిటీ మంత్రి లేకుండా,కనీసం మైనారిటీ ఎమ్మెల్యే కూడా లేకుండా పాలన చేసిన సంగతి రాష్ట్ర ప్రజలు మరిచారా అని ప్రశ్నించారు?.టిడిపి అయిదేళ్ల పాలనలో మైనారిటీల సంక్షేమానికి చేసిన బడ్జెట్ కేటాయింపులకు,నేటి వైసిపి ప్రభుత్వ కేటాయింపులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని గౌస్ మొహిద్దీన్ ప్రశ్నించారు ? స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి గారు ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్ కల్పిస్తే వాటిని అడ్డుకోవడానికి టిడిపి ప్రయత్నించిన విషయం అందరికీ తెలిసిందేనని గౌస్ మొహిద్దీన్ అన్నారు.తమకు దక్కే చిల్లర డబ్బుల కోసం ముస్లిం మైనారిటీలను బిజెపి కి తాకట్టు పెట్టడం అల్లా దగ్గర కూడా క్షమాపణ ఉండదు. మరేమిటని ప్రశ్నించారు ? ఆసిఫ్ భాయ్ గురించి మాట్లాడుతున్న ఈ మైనారిటీ నాయకులు సుజనా అవినీతి చరిత్ర గురించి మాట్లాడాలి అని డిమాండ్.చేశారు.నియోజకవర్గం హద్దులు తెలియని, కొండప్రాంత సమస్యలు పట్టని సుజనా చౌదరి రేపు ఎన్నికల్లో ఓడిపోగానే హైద్రాబాద్ లోని తన నివాసానికో,ఢిల్లీ లోని తన బంగ్లా కో వెళ్తాడని మరి ఆసిఫ్ గెలిచినా,ఓడినా పశ్చిమ ప్రజల మధ్యనే ఉంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి. %+వీజ% భాషా మాట్లాడుతూ ఒక కార్పొరేటర్ గా చేసిన మైనారిటీ నాయకుడు షేక్ ఆసిఫ్ కు ఎమ్మెల్యే సీటు ఇచ్చిన ఘనత వైఎస్ జగన్మోహనరెడ్డి గారిది అయితే,ఆయనపై ఢిల్లీ నుండి ఒక అవినీతి



ఆర్థిక నేరగాడిని బిజెపి పక్షాన నిలిపిన దుర్మార్గ చరిత్ర చంద్రబాబుదని పార్టీ .రేపటి ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీల అండదండలతో ఆసిఫ్ భాయ్ ఘన విజయం సాధించబోతున్నారని,కానీ చరిత్రలో మీరు మైనారిటీ ద్రోహులుగా మిగిలిపోతారని ఈ సందర్భంగా %+వీజ% భాషా హెచ్చరించారు. పత్రికా సమావేశంలో. జిల్లా కార్యదర్శి. జిల్లా. భాషి.జిల్లా డైరెక్టర్. హబీబుల్లా. షాది ఖానా కమిటీ అధ్యక్షులు.కాటన్ కరిముల్లా.జిల్లా మహిళాకార్యదర్శి.సల్మా సుల్తానా. నాయకులు. ప్రముఖ వ్యాపారస్తులు సయ్యద్ నాసర్ కరిముల్లా న్యాయ వాది. మీరా హుస్సేన్. ముంతాజ్. నసీమా. హుస్సేన్ షరీఫ్. సర్దార్ ఖాన్. గోరు సలీం. కరీం ఖాన్ నజీర్. షాహిదా బేగం. రేష్మ బేగం. అక్బర్.

# ముస్లిం ద్రోహులను తరిమికొట్టాలి

**-సుజనా, చిన్నిలు ఇద్దరూ ఆర్థిక నేరగాళ్లే**

**-మోడీ ప్రచారం చేస్తే పశ్చిమంలో వైసీపీకి అత్యధిక మెజార్టీ వస్తుంది**

**-ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో భారీగా పాల్గొన్న ముస్లింలు**

విజయవాడ , మేజర్‌న్యూస్:ముస్లింలకు అన్యాయం చేసే ముస్లిం ద్రోహులను తరిమికొట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థి కేశినేని నానిగారు అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర నేత అబ్దుల్ వాహబ్




ఆధ్వర్యంలో పాతబస్తీలోని మాడపాటి క్లబ్ ఆవరణలో ముస్లింల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని నానిగారు మాట్లాడుతూ బీజేపీకి కొమ్ముకాస్తున్న ముస్లిం ద్రోహులను తరిమికొట్టాలన్నారు.%-% తాను పార్లమెంట్‌లో ముస్లిం మైనార్టీలకు మద్దతుగా ఉన్నానని, ఎప్పుడూ వారికి వ్యతిరేకంగా తాను వ్యవహరించలేదన్నారు. %-%ముస్లిం మైనార్టీలకు గడిచిన పదేళ్ల కాలంలో తాను అండగా ఉన్నానని వివరించారు. సుజనాచౌదరికి మద్దతుగా నరేంద్రమోదీ ప్రచారం చేస్తే పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ ఆసిఫ్‌కు 30 వేల మెజార్టీ ఖాయమన్నారు.%-% నరేంద్రమోదీకి ఆసిఫ్‌కు పోటీ అని పేర్కొన్నారు.%-% షేక్ ఆసిఫ్‌గారు మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పని చేసిన మైనార్టీ నేత నేడు బీజేపీకి ఓటు వేయాలని కోరడటం సిగ్గుచేటన్నారు. చిల్లర కోసం ఆశపడి ముస్లిం మైనార్టీల భవితను బీజేపీకి తాకట్టు పెట్టే ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్న ముస్లింలు నిజమైన ద్రోహులని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఆయన కార్పొరేటర్‌గా సీటు ఇస్తే గెలిచానని, కానీ తాను జగన్‌ను, పార్టీని నమ్ముకొని ఉన్నానన్నారు. ఆయన టీడీపీకి అమ్ముడుపోయాడని, ఇప్పుడు బీజేపీకి అమ్ముడుపోయాడని చెప్పారు. ముస్లిం సమాజం ఆయనను క్షేమించందన్నారు. పోతిన మహేష్ మాట్లాడుతూ లోకల్ వ్యక్తి షేక్ ఆసిఫ్‌కు విజయవాడ పశ్చిమ నియోకవర్గం యావత్ మద్దతుగా ఉందన్నారు. . ఎక్కడ నుంచో వచ్చి బీసీలు, అట్టడుగ వర్గాల కష్టాన్ని దోచుకున్న సుజనాచౌదరి వంటి ఆర్థిక నేరగాళ్లను పశ్చిమ ప్రజలు తరిమికొట్టాలన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించటం తధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమానికి 54వ డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్ అర్షద్‌గారు అధ్యక్షత వహించగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీగారు, రాష్ట్ర కార్యదర్శి జీఎంసీ బాషాగారు, జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ షేక్ గౌస్‌మొహిద్దీన్‌గారు, షేక్ బాషిగారు, కార్పొరేటర్లు ఎండీ ఇర్ఫాన్‌గారు చలపతిరావు వివిధ సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.





# గద్దె రామ మోహన్ ప్రజాదీవెన యాత్ర

విజయవాడ , మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారం లో భాగంగా 10వ డివిజన్ %= =% గార్డెన్స్ కోనేరు మధుసూదన్ రావు పార్కు వద్ద నుండి శాసనసభ్యులు గద్దె రామ మోహన్ ప్రజాదీవెన యాత్ర ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమానికి నందమూరి తారక రామారావు గారి తనయుడు నందమూరి రామకృష్ణ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ లో తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమం పేరుతో ప్రతి పథకంలోను స్కామ్-నందమూరి రామకృష్ణ

## 10వ డివిజన్ ఎన్నికల ప్రచారం

విజయవాడ , మేజర్‌న్యూస్:వైఎస్.జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం సంక్షేమం పేరుతో అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకంలోనూ స్కామ్ ఉందని, ప్రజా



సంక్షేమ పథకాలకు చిరునామా తెలుగుదేశం పార్టీయేనని ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ, గద్దె రామమోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్లోని ఆర్ఆర్ గార్డెన్స్ కోనేరు మధుసూధన్రావు పార్కు దగ్గర నుంచి జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోమన్ శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నెల 13వ తేదిన జరగనున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు.ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు కుమారుడు నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ గత ఐదు



సంవత్సరాలుగా వైఎస్.జగన్మోహన్రెడ్డి రాక్షస పాలనను చూశామని అన్నారు. వ్యవస్థలను అన్నింటిని నాశనం చేశారని అన్నారు. ఎవ్వరికి సెక్యూరిటీ లేదన్నారు. ఎన్టీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను దేశం మొత్తం అమలు చేస్తోందన్నారు. సంక్షేమానికి చిరునామా తెలుగుదేశం పార్టీ అన్నారు. విద్యుత్, బస్సు ఛార్జీలు, ఇంటి పన్నులు పెంచారని చెప్పారు. ఇసుకను బ్లాక్ మార్కెట్కు విక్రయించి అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్, విజయవాడ ఎంపీగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్లతో జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చాడని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సంక్షేమం కోసం వైఎస్. జగన్మోహన్రెడ్డి ఏమాత్రం కృషి చేయకపోగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం సరఫరా చేసిన కల్తీ మద్యం తాగి ఐదు లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు మరణించారని చెప్పారు. ఇంకా లక్షల సంఖ్యలో తీవ్ర ఆనారోగ్యంతో ఆసుపత్రుల్లో మృత్యువు కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. పేదల ఆరోగ్యంపై జగన్మోహన్రెడ్డికి ఏమాత్రం జాలి లేదని అన్నారు. చదువు పూర్తి అయినా ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులకు సర్టిఫికెట్లు చేతి రాలేదని యువత తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారన్నారు. ఒక్కొక్క కాలేజీలో వేల సంఖ్యలో సర్టిఫికెట్లు బీరువాల్లో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీ నాయకులను పోలీసులను అడ్డుపెట్టుకుని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వ్యవస్థలను అన్నింటిని జగన్ నిర్వీర్యం చేస్తున్నాడన్నారు. ప్రజలందరూ ఈ విషయాలను గమనించాలన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమం అంటూ అనేక స్కామ్లను జగన్ ప్రభుత్వం పాల్పడుతోందని అన్నారు. ఓటు ద్వారా రాజధాని అమరావతిని కాపాడుకోవాలని అన్నారు. యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు మంచి చదువు, వ్యాపారులకు వ్యాపారం రాజధానివల్ల వస్తాయని, కూలీలకు రోజువారి పనులు కూడా అమరావతిని రాజధానిగా చేసుకోవడం వల్ల కలుగుతాయని చెప్పారు. వైఎస్సార్సీపీ కుట్రలో భాగంగా ఈ నియోజకవర్గంలో జనసేన గుర్తు అయినా గాజుగ్లాసు గుర్తును కూడా బ్యాలెట్ పేపర్లో పెట్టించారని, ఓటర్లు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేయాల్సిందిగా ఆయన కోరారు.

కార్పొరేటర్ దేవినేని అపర్ణ మాట్లాడుతూ వైఎస్. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఎప్పుడు దిగిపోతుందా, చంద్రబాబునాయుడు ఎప్పుడు ముఖ్యమంత్రి అవుతారా అని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. మన అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేసుకునేందుకు ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు గెలిచి ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల వల్ల ప్రతి కుటుంబానికి ఎంతోమేలు జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పొన్నం శ్రీనివాస్, పోతంశెట్టి నాగేశ్వరరావు, ముమ్మనేని ప్రసాద్, పొలగాని జగన్మోహనరావు, జయప్రకాష్, రాజేంద్ర, నందమూరి శ్రీనివాస్, వాసు, చలసాని రోజా తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో ఉద్యోగులకు స్వర్ణయుగం

**-ఆనాడు రూ. 16 వేల కోట్ల లోటు బడ్జెట్ వున్న తెలంగాణతో సమానంగా ఫిట్ మెంట్ ఇచ్చారు**

**-వైసీపీ పాలనలో పెరిగిన ధరలతో పోలిస్తే జీతాల పెంపు లేదు – కోతలే**

**-ఉద్యోగ, ఉపాధ్యాయులు విజ్ఞతతో ఆలోచించాల్సిన సమయం వచ్చింది**

ఎన్నికల ప్రచారంలో గన్నవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు పిలుపు

హనుమాన్ జంక్షన్, మే 3, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. శుక్రవారం సాయంత్రం ఆయన బాపులపాడు మండలంలోని కె. సీతారామపురం, కొయ్యూరు గ్రామాల్లో స్థానిక నాయకులతో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్న యార్లగడ్డ వెంకట్రావుకు అడుగడుగున గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు, పూల వర్షం కురిపిస్తూ మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ధర్పణంగా టిడిపి – జనసేన సంయుక్త మ్యానిఫెస్టో నిలిచిందని తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.చంద్రబాబు పాలనలో ఉద్యోగులకు స్వర్ణయుగంలా ఉండేదని, ఆనాడు రూ. 16 వేల కోట్ల లోటు బడ్జెట్ తో ప్రారంబించినా ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పెద్దన్నగా 43 శాతం పీఆర్సీ అమలు చేశారని, రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా రూ. 3, 610 కోట్ల భారాన్ని మోయడానికి వెనుకాడకుండా చంద్రబాబు మానవత్వంతో వ్యవహరించారని, ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 నుంచి 60 ఏళ్లకు పెంచి ఆపద్భాందవుడిగా మారారని అన్నారు. వైసీపీ పాలనలో ఉద్యోగుల ఫిట్ మెంట్ 43 శాతం నుంచి 27 శాతానికి కోత విదించారని, పెరిగిన ధరలతో పోలిస్తే జీతాల పెంపు లేదనీ, సి.పి.యస్ హామీపై మాటతప్పి మడమ తిప్పారని అన్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇసుకను అందుబాటులో లేకుండా చేసి నిర్మాణ రంగం పై ఆధారపడి బ్రతుకుతున్న సుమారు 40 లక్షల మంది కార్మికులకు పనిలేకుండా, సరైన ఆదాయ మార్గాలు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులు ఈసారైనా విజ్ఞతతో ఆలోచించాల్సిన సమయం వచ్చిందని, ప్రజలపై భారం మోపుతూ, కార్మిక హక్కులను హరిస్తున్న వైసీపీని చిత్తు చిత్తు గా ఓడించాల్సిన భాద్యత ఆయా వర్గాలపై ఉందని అన్నారు.తెదేపా, జనసేన కూటమి ప్రకటించిన మ్యానిఫెస్టో రాష్ట్రాన్ని ప్రగతి బాటలో అగ్ర స్థానంలో నిలిపే దిశగా ఉందని దీనిని అమలు చేసే శక్తి, సామర్ధ్యాలు కలిగిన నాయకుడు నారా చంద్రబాబునాయుడని ప్రశంసించారు. పేద ప్రజలకు సేవచేస్తూ, గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపదాన నిలపాలని దృఢమైన సంకల్పంతో ఉన్నానని, ప్రజలందరూ మొదటి ఓటును గాజుగ్లాసు గుర్తుకు వేసి మచిలీపట్నం పార్లమెంటు కూటమి అభ్యర్థియైన వల్లభనేని బాలశౌరికి, రెండవ ఓటు సైకిల్ గుర్తుకు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో చలమలశెట్టి రమేష్, దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్, తూమాటి సాంబశివరావు, కొల్లి సత్యన్నారాయణ, కొల్లి రాంబాబు, వెలగా రాంబాబు, వడ్డీ నాగేశ్వరరావు, చెన్నుబోయిన నాగరాజు, ప్రొద్దుటూరు గంగరాజు, అచ్చన వెంకటేశ్వరరావు, తోట మురళీధర్, చెన్నుబోయిన సాంబశివరావు, చౌటుపల్లి చిరంజీవి, చౌటుపల్లి భాగ్యరాజు, అజయ్, బల్లా జగదీష్, కంచనపల్లి రామారావు, అప్పలరాజు, రామ్ ప్రసాద్, కర్రా ప్రసాద్ పాల్, చంద్రమౌళి, ఎనికేపల్లి రామారావు, ఎనికేపల్లి శ్రీనివాసరావు, చెన్నుబోయిన కామేశ్వరరావు, వంపుగాని చిన్ని, యనమదల సుధాకర్, తుమ్మల ఉదయ్, వడ్లమూడి మూర్తి, తుమ్మల మధు, లావేటి వెంకటేశ్వరరావు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా సూపర్ సిక్స్ పథకాలతో ఆర్థిక భరోసా

## యార్లగడ్డ జ్ఞానేశ్వరి

హనుమాన్ జంక్షన్, మే 3, మేజర్ న్యూస్ : గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి పార్టీలు బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు గెలుపును కాంక్షిస్తూ, బాపులపాడు మండలంలోని పెరికీడు గ్రామంలో గ్రామ టిడిపి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మూడు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి పార్టీలు బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి యార్లగడ్డ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ మోసకార సంక్షేమం అమలు చేస్తూ అన్ని ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై తీవ్రమైన భారం మోపిన ఘనత వైసీపీకే దక్కుతుందని అన్నారు. ఈ పరిస్థితిలో నిరుపేదలకు మరియు మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు పెరిగిన ధరల భారం నుండి ఉపశమనం కలిగే విధంగా రూపకల్పన చేశారని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి



వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరికీ సూపర్ సిక్స్ పథకాలు అందుతాయని భరోసానిచ్చారు.రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి యార్లగడ్డ వెంకట్రావును, గాజుగ్లాసు గుర్తుకు ఓటువేసి బందరు పార్లమెంటు కూటమి అభ్యర్థి బాలశౌరిని అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వేగిరెడ్డి పాపారావు, మూల్పూరి సాయి కళ్యాణి, రాజులపాటి శ్రీనివాసరావు, బేతాళ ప్రమీలారాణి, వడ్డిల్లి లక్ష్మీ, ఆర్నేపల్లి సుబ్బారావు, కొత్తూరు ఆంజనేయులు, మోచర్ల గిరి మరియు టిడిపి, జనసేన, బిజెపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య

తెలుగు రాష్ట్రాల్లో ప్రచురితమవుతున్న ప్రముఖ దిన పత్రిక ఎన్‌డిపి 'సూర్య'లో వ్యాపార, ఇతర ప్రకటనలు ఇచ్చి తమ పత్రికను ప్రోత్సహించాలి. ప్రకటనలకోసం ఈక్రింది నెంబర్లను సంప్రదించాలి.

1. 9603461255
2. 9494662279

# ఎన్నికల తర్వాత చంద్రబాబు జైలుకి వెళ్తారు

## ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్

విజయవాడ పశ్చిమ, మేజర్‌న్యూస్:పశ్చిమ నియోజకవర్గ.ఎన్నికల్లో ప్రచారం భాగంగా ఈరోజు ఉదయం 52వ డివిజన్. మల్లికార్జున పేట ఇంచార్జ్. తంగిళ్ళపూర్ణచంద్రరావు.రాము ఆధ్వర్యంలో కొండ ప్రాంతాల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ ప్రతి గడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలను అందుతున్నాయా లేక ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ప్రజలందరూ వాలంటరీ వ్యవస్థ మీద ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రని దుమ్మెత్తిపోస్తున్నారు.జగన్మోహన్ రెడ్డి సంక్షేమం అభివృద్ధి చూసి ఓర్వలేని ఈ మూరు?లను కృష్ణానదిలో ముంచితే గాని సిగ్గు రాదని ప్రజలు ద్వేషిస్తున్నారు జరగబోవు ఎన్నికల లో జగన్మోహన్ రెడ్డికి ఆసిఫ్‌కి ఓటు వేసి. సంక్షేమం అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని గెలిపిస్తామని ప్రజలు కోరుతున్నారు. ఆసిఫ్ మాట్లాడుతూ అవ్వాతాతలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, దివ్యాంగులు, ఒంటరి మహిళల ఉసురు తప్పకుండా టీడీపీ, బీజేపీ, జనసేనకు తగులుతుందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలకు దమ్ముంటే పింఛను కోసం బ్యాంకుల వద్ద మండుటెండలో పడిగాపులు పడుతున్న పండుటాకుల ముసలి వారి.వద్దకు వెళ్లి ఓట్లు అడగాలి. జగనన్న అధికారంలో లేకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో ఇప్పటికే ప్రతి ఒక్కరికీ తెలిసింది. గత ఐదేళ్లుగా తాము ఎలా ఆత్మగౌరవంతో జీవనం సాగించామో అర్థం అవుతోంది. ఇక చంద్రబాబు అధికరంలోకి వస్తే మళ్లీ మాకు కష్టాలు, కన్నీళ్లు తప్పవని పింఛనుదారులతోపాటు ప్రజలందరికీ స్పష్టంగా కళ్లముందు



కనిపిస్తోంది. అందుకే టీడీపీ సూపర్ సిక్స్ అంటూ ఊదరగొడుతున్న మ్యానిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదు. అందువల్లే టీడీపీ, జనసేన మ్యానిఫెస్టో కాపీలు చెత్త కుప్పల్లోకి చేరుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల తర్వాత చంద్రబాబు జైలుకు చేరుతారన్నారు. ఇక చంద్రబాబు శిష్యుడు సుజనా చౌదరి హైదరాబాదులోని తన ఇంటికి చేరుతాడని తెలిపారు. వీళ్లు ఎవరూ పోలింగ్ ముగిసిన తర్వాత పశ్చిమ నియోజకవర్గంలో కనిపించరు. ఫలితాలు విడుదలైన తర్వాత ఇప్పుడు తమ వెంట వచ్చిన వారికి కూడా దొరకరు.కాబట్టి వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దన్నారు. ప్రజల దీవెనలతో మేం ఘన విజయం సాధిస్తాం. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా నిరంతరం అందుబాటులో ఉండేది మేము. ఎన్నికల ముందు ఇక్కడే ఉన్నాం. ఎన్నికల తర్వాత ఇక్కడే ఉంటాం.ఈ కార్యక్రమంలో. కార్పొరేటర్ చలపతిరావు. రాష్ట్ర డైరెక్టర్లు. చంద్రశేఖర్ రెడ్డి. గురు మంతు మహేష్. నగరాల రాష్ట్ర అధ్యక్షులు. బాయ్ అన్న బాబ్జి గారు. ఎం రామకృష్ణ గారు. ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షులు. విశ్వనాథ్ రవి. నాయకులు. బంకా శ్రీను. దుక్క వేణు. సంక బత్తుల అశోక్. కర్రీ గౌరీ. బెవర సురేష్. కోయ దుర్గారావు. జగళంకి కిషోర్. అయితా కిషోర్.బై పిల్ల రమేష్. బంక తేజ. వానపల్లి త్రిమూర్తులు. రాజగిరి సురేష్. వై మాణిక్యం. ఎన్ రాజశేఖర్. డి కొండా శ్రీనివాస్. ఏల్చూరి నీలిమ. ఎస్ కృష్ణవేణి. డి అనురాధ. పి సుశీల. ఎన్ శారద. మేరీ. అప్పయమ్మ. రాజ్యలక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

# వద్దు బాబోయ్ వైఎస్సార్సీపీ అంటున్న ప్రజలు

### -సైకిల్ గుర్తుకు ఓటు వేసి అమరావతిని అభివృద్ధి చేసుకుందాం
### -4వ డివిజన్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో గద్దె అనురాధ, గద్దె రాజేష్, గద్దె క్రాంతి

విజయవాడ, మేజర్ న్యూస్:ఐదు సంవత్సరాల జగన్మోహన్‌రెడ్డి పాలనను చూసిన రాష్ట్ర ప్రజలు వద్దు బాబోయ్ వైఎస్సార్సీపీ పాలన అంటున్నారని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్రాన్ని, రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేసుకుంటామని ప్రజలు నిర్ణయించుకున్నారని ఆమె చెప్పారు.

శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ, వెటర్నరీ కాలనీ, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ, గద్దె రామమోహన్ తనయులు గద్దె రాజేష్, గద్దె క్రాంతి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్ళి వివరించారు.ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు అమరావతిని రాజధానిగా ప్రకటించినప్పుడు అసెంబ్లీలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాజధానిగా అమరావతిని ఆమోదిస్తున్నానని చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేయకపోగా విధ్వంసం సృష్టిస్తున్నారని చెప్పారు. అమరావతిలో ఉన్న రోడ్లను తవ్వేశారని, డ్రైనేజీ పైపులను పగులకొట్టారని చెప్పారు. చంద్రబాబునాయుడు నిర్మాణం చేసిన భవనాల్లో నుంచే జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని చెప్పారు. టీడీపీ హాయంలోనే నిర్మాణం చేసిన కోర్టుల్లో నుంచే ఇప్పుడు న్యాయం జరుగుతుందని అన్నారు. చంద్రబాబునాయుడు హాయంలో అమరావతి నిర్మాణానికి ఒక్క ఇటుక కూడా వేయలేదని చెబుతున్న జగన్ ఎక్కడ కూర్చుని పాలన సాగిస్తున్నారని ప్రశ్నించారు. జగన్కు స్పృహ లేకుండా మాట్లాడుతున్నారని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వం వైఎస్సార్సీపీదని అన్నారు. ఏ మాత్రం అవగాహన లేని వారిని జగన్మోహన్‌రెడ్డి



మంత్రులను చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి నివాసం ఉంటున్న తాడేపల్లి ప్యాలెస్కు కూతవేటు దూరంలోనే మహిళను మానభంగం చేసిన కేసులో శిక్షలు పడలేదన్నారు. రాష్ట్రంలో 33 వేల మంది మహిళలు మిస్సింగ్ అయితే సిగ్గు లేకుండా పాలన చేస్తున్నారన్నారు. మహిళా రక్షణ కోసం దిశ చట్టం తెచ్చానని చెప్పుకుంటున్న జగన్కు ఆ చట్టానికి చట్టబద్ధత లేదని తెలియదా అని ప్రశ్నించారు. అమ్మఒడి ద్వారా కుటుంబంలో ఇద్దరికి రూ.15 వేలు ఇస్తానని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కరికి మాత్రమే అమ్మఒడి నిధులు ఇచ్చారని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున జమ చేస్తామని అన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ దిగజార్చారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, తుమ్మల కృష్ణారావు, సలిమిశెట్టి రాజామణి, చిగురుపాటి యుగంధర్, స్వర్ణ, ఆంజనేయులు, ఎస్.వెంకటరత్నం నాయుడు, కడియాల దుర్గాభవానీ, పి. రత్నశ్రీ తదితరులు ఉన్నారు.

## న్యాయవాదులు జగన్‌కు అండగా ఉండాలి

విజయవాడ పశ్చిమ,మేజర్ న్యూస్:రాష్ట్రానికి ఎంతో మేలు చేసే విధంగా అద్భుతమైన పరిపాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి న్యాయవాదులందరూ అండగా ఉండాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఆసిఫ్‌గారు అన్నారు.బెజవాడ బార్ అసోసియేషన్ ప్రాంగణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు షేక్ ఆసిఫ్‌గారు, వెలంపల్లి శ్రీనివాసరావుగారు, దేవినేని అవినాష్ గార్లకు మద్దతుగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆసిఫ్‌మాట్లాడుతూ రాష్ట్రంలో గొప్ప సంస్కరణలకు శ్రీకారం చుట్టి పరిపాలనలో అద్భుతమైన మార్పులను తీసుకొచ్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు.%-%సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ద్వారా





పాలనను ప్రజలకు చేరువు చేసిన గొప్ప దార్శినిక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.%-%విద్యా, వైద్య రంగాల్లో తమ ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులు ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు.ప్రధానంగా సంక్షేమం, అభివృద్ధి అంశాల్లో తమ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అద్భుతమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నారన్నారు. %-%యువ న్యాయవాదులకు సైతం సంక్షేమ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. బి బి ఏ. ప్రెసిడెంట్. కొత్త చంద్రమౌళి ,జనరల్ సెక్రటరీ. అరిగళ్ళ రాజా. వైయస్సార్సీపి లీగల్ సెల్ రాష్ట్రఉపాధ్యక్షులుపిల్లా రవి. నరహరిశెట్టి శ్రీహరి. సత్యనారాయణ రెడ్డి.బూసి సతీష్.బసవ రెడ్డి.విట్టల్ రావు.జ్యోతి. తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## గడప గడపకు వైఎస్ఆర్‌లో జోగి రాజీవ్

ఉయ్యూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని 17వ వార్డులో ఇళ్లను సందర్శిస్తూ " గడప గడపకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ " కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ఏమైనా సమస్యలు ఉంటే త్వరలో పరిష్కారం చూపుతామని జోగి రమేష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జూనియర్ ఎన్టీఆర్ ను అణగదొక్కాలని చూస్తున్న

# తెలుగుదేశం పార్టీని అభిమానులు చిత్తుచిత్తుగా ఓడించాలి

**-ఎమ్మెల్యే కొడాలి నాని..**

**-ఎమ్మెల్యే నానీకు మద్దతు తెలియజేసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్**

గుడివాడ, మేజర్ న్యూస్:జూనియర్ ఎన్టీఆర్ ను అణగదొక్కాలని చూస్తున్న తెలుగుదేశం పార్టీని అభిమానులు చిత్తుచిత్తుగా ఓడించాలని ఎమ్మెల్యే కొడాలి నాని పిలుపునిచ్చారు.పెద్ద ఎన్టీఆర్, జూనియర్ ఎన్టీఆర్,హరికృష్ణ లపై నాకు,సీఎం జగన్ కు అమితమైన ప్రేమని, అందుకే విజయవాడకు ఎన్టీఆర్ జిల్లా అని పేరు పెట్టామని తెలిపారు.గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆత్మీయ సమావేశానికి ముఖ్య ఎమ్మెల్యే కొడాలి నాని.అతిథిగా పాల్గొన్నారు.పార్టీ వ్యవస్థాపకుడు అన్న ఎన్టీఆర్ కు నమ్మకద్రోహం చేసి.... పార్టీని లాక్కున్న నీచుడు చంద్రబాబు అని ఆరోపించారు.అన్న ఎన్టీఆర్ వారసులు,అభిమానులెవరు టిడిపిలో ఉండరు,చంద్రబాబు వెంట నడవరన్నారు.పదిమంది జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు జండా పట్టుకొని టిడిపి కార్యక్రమాలకు వెళితే... ఆ పార్టీ కార్యకర్తలు తన్ని తరిమేసే పరిస్థితి అనేక చోట్ల చూశామని అన్నారు.

మన కుటుంబ సభ్యుడైన ఎన్టీఆర్ అభిమానులపై దాడులు చేయవద్దని చంద్రబాబుగాని,లోకేష్ గాని తమ కార్యకర్తలకు ఎప్పుడు చెప్పలేదన్నారు.అభిమానులందరూ కష్టపడి టిడిపిని గెలిపిస్తే.... ఎన్టీఆర్ ను తుంగలో తొక్కుతారని,లోకేష్ ను అందలం ఎక్కిస్తారని ఆరోపించారు.ఎన్టీఆర్ టిడిపి పగ్గాలు పట్టుకున్నప్పుడే అభిమానులు ఆ పార్టీకి మద్దతు ఇవ్వాలి. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉన్న తెలుగుదేశం పార్టీని చిత్తూ చిత్తుగా ఓడిస్తేనే.... పార్టీ పగ్గాలు ఎన్టీఆర్ కి వస్తాయి. ఎవరైతే పెద్ద ఎన్టీఆర్ ను



వెన్నుపోటు పొడిచారో.... పార్టీని కాపాడుకోవడానికి వాళ్లే జూనియర్ ఎన్టీఆర్ కాళ్ల దగ్గరికి వస్తారు.

పెద్ద ఎన్టీఆర్ కు దొంగలాంటి చంద్రబాబు మోసం చేస్తే.... జూనియర్ ఎన్టీఆర్ ను ఐటీడీపీ ద్వారా సోషల్ మీడియాలో తిట్టిస్తున్నారు.నేను పెద్ద ఎన్టీఆర్ భక్తుడిని.... నందమూరి హరికృష్ణ నా గురువు... నేను వైసీపీలో ఉన్నా నాకు రాజకీయంగా జన్మనిచ్చింది ఎన్టీఆర్ అని ధైర్యంగా చెబుతాను. నేను తిరిగే కారుకు ఎన్టీఆర్.... వైయస్సార్ రెండు ఫోటోలు పెట్టుకుని దమ్ముగా ధైర్యంగా తిరుగుతాను.ఎన్టీఆర్ కుటుంబంతో నాకు ఉన్న బాంధవ్యం విడదీయరానిది.... వారికోసం నేను.... నాకోసం వారు అనేక త్యాగాలు చేశారు.

తెలుగుదేశం పార్టీ గౌడ, యాదవ,మత్స్యకార, ఇతర బీసీ సామాజిక వర్గాలను విస్మరించింది.కనీసం వారికి సీట్లు కూడా కేటాయించని పరిస్థితి. సీఎం జగన్ బీసీ కులాల అభివృద్ధికి కార్పొరేషన్లను ఏర్పాటుచేసి... అనేక రాజ్యాంగ పదవులు ఇవ్వడమే కాక.... రాజ్యసభ స్థానాలు ఇస్తూ.... ఎమ్మెల్యే ఎంపీ సీట్లను సగం వారికే కేటాయించింది.ప్రజలను నమ్ముకొని ధైర్యంగా ముందుకు వెళుతున్న సీఎం జగన్ కు.... నాకు అభిమానులు మద్దతుగా నిలవాలి.జూ.ఎన్టీఆర్ ను ఒక విఐపిగా గౌరవిస్తాము.ఆత్మీయ సమావేశంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు యార్లగడ్డ మురళి, చింతలగుంట ఫణి,పాలెం నాని, బండి కోటి బాబు, కేశన మహేష్, యార్లగడ్డ నాని, మోహన్ యార్లగడ్డ, పెద్ద సంఖ్యలో ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ఇది అఖరి పోరాటం

**టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము**

గుడివాడ, మేజర్ న్యూస్: రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ఇది అఖరి పోరాటమని,దీనిలో న్యాయ నిర్ణేతలు ఓటర్లేనని టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు.కుల మత వర్గాలకతీతంగా మన భావితరాల భవిష్యత్తు కోసం, ప్రతి



ఒక్కరు చంద్రబాబు నాయకత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. గుడివాడ, గుడ్లవల్లేరు మైనార్టీ నాయకుల సమక్షంలో వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు, యువత టిడిపిలో చేరారు.వెనిగండ్ల రాము నాయకత్వానికి ముస్లిం మైనార్టీ పెద్దలు, యువత మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు కోసరాజు బాపయ్య చౌదరి, వల్లభనేని వెంకటరావు గారు పాల్గొన్నారు.రాము నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ముందుగా మైనార్టీ సోదరులతో కలిసిరాము ప్రార్థనల్లో పాల్గొన్నారు.మీ వెంటే మేమంతా అంటూ తమ సాంప్రదాయం ప్రకారం రామును మైనార్టీ పెద్దలు సత్కరించారు.గుడివాడ నియోజకవర్గంలో తనకు మద్దతుగా నిరుస్తున్న ముస్లిం సోదర సోదరీమణులకు శిరస్సు వంచి నమస్కరించారు.ఈసందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ సర్వనాశనం అయిపోతున్న మన రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే పొత్తు పెట్టుకున్నామన్నారు. గతంలో ఎన్డీయేలో తెదేపా ఉన్నప్పుడు ముస్లిం సోదరులకే ఎక్కువ మేలు జరిగిందని గుర్తుచేశారు.సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూను రెండోభాషగా చేసింది తెదేపానే అని అన్నారు.ముస్లింలకు ప్రత్యేకంగా ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్, విజయవాడ, కడపలో హజ్ హౌస్‌లను చంద్రబాబు పాలనలో కట్టారని చెప్పారు.రంజాన్ తోఫా, ఆడబిడ్డలకు దుల్హాన్, మైనారిటీ విద్యార్థులకు విదేశీవిద్య, ఇమామ్‌లకు పారితోషికం ఇచ్చింది టిడిపి పాలనలోనే జరిగిందన్నారు. అభివృద్ధి గురించి పట్టించుకోకుండా, అరాచకానికే ప్రాధాన్యతనిస్తున్న వైకాపా, గంజాయి మొక్కలను పీకడంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యుడు కావాలని కోరారు.రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చలేని ప్రభుత్వం మూడు రాజదానుల పేరుతో మోసం చేస్తుందని ఆరోపించారు. 20 ఏళ్లుగా తమకు జరుగుతున్న మోసాన్ని గుర్తించిన ప్రజలు ఓట్ల రూపంలో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.మన గుడివాడ అభివృద్ధి, భావితరాలు బాగుండాలంటే, ప్రజలందరూ చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని కోరారు. కౌతవరం గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు షేక్ ఖదీర్, సయ్యద్ బాజీ, ఎండి సుభాని, ఎండి హాజీ, ఎండి రఫీ, తాజుద్దీన్, ఇల్దాస్, ఇక్బాల్, షేక్ బాషా, షేక్ అన్వర్, అబ్దుల్ ఖాసిం, సయ్యద్ ఇర్ఫాన్, సయ్యద్ మోబిన్, షేక్ అమీద్ ఖాన్, మరియు మైనార్టీ యువత, గ్రామానికి చెందిన కే ప్రసాద్, రాము సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

అత్తింటి వేధింపులకు

# వివాహిత ఆత్మహత్య

మొవ్వ మేజర్ న్యూస్: అత్తింటి వేధింపుల కారణంగా ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని గూడపాడు గ్రామంలో జరిగింది. కూచిపూడి పోలీసులు అందించిన వివరాల మేరకు గూడపాడు గ్రామానికి చెందిన వీడే సాంబశివరావుకు పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడ గ్రామానికి చెందిన దుర్గ భవానికి గత పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వివాహ సమయంలో అన్ని లాంఛనాలు ఇచ్చి జరిపించారు. అయితే వీరి దాంపత్య జీవితం సజావుగానే సాగుతున్న తరుణంలో మృతురాలు దుర్గాభవాని ని భర్త సాంబశివరావు, అత్త సామ్రాజ్యం, ఆడపడుచులు వేధింపులకు గురి చేయడంతో ఈనెల రెండవ తేదీ తేదీన దుర్గ భవాని(30) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు దుర్గ భవానికి ఒక పాప, బాబు ఉన్నారు. దుర్గ భవాని మృతికి భర్త, అత్త ఆడపడుచులు వేధింపులే కారణమని మృతురాలు తల్లి కొండేటి లక్ష్మి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంఘటనపై కూచిపూడి ఎస్సై టి శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# దౌర్భాగ్యపు జగన్ పాలన అంతం కావాలి

**-ప్రజా సంక్షేమం ఎన్డీయే కూటమితోనే సాధ్యం**

**-కేశినేని శ్రీదేవి**

**-19వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

విజయవాడ : రాష్ట్రాన్ని సర్వనాశనం చేయటానికి, ప్రజలను దోచుకు



తినడానికి ఏ ముఖ్యమంత్రి ఆలోచించని విధంగా జగన్ ఆలోచించాడు. చెత్తపై పన్ను విధించిన దుర్మార్గపు దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి. అమరావతి నిర్మాణం నిలిపి వేసి, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయకుండా, నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశాలు చూపించకుండా ప్రజల భూములు, పోలాలు లాక్కోవటానికి ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టం తెచ్చిన సైకో ఈ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి..ఈ దౌర్భాగ్యపు పాలనకు అంతం పలకాలని కేశినేని శ్రీదేవి అన్నారు. బిజెపి, జనసేన బలపరిచిన విజయవాడ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ గారు, తూర్పు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి గద్దె రామ్మోహన్ గార్ల విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం కేశినేని శివనాథ్ సోదరి కేశినేని శ్రీదేవి 19వ డివిజన్ ఫకీర్ గూడెం ప్రాంతంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. అధికారంలోకి రాగానే చంద్రబాబు అమలు చేయబోయే సంక్షేమ పథకాలతో మహిళలకు జరగబోయే మేలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేశినేని శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికం, నిరుద్యోగం పెరిగిందన్నారు.రాష్ట్ర ప్రగతి కోసం కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలోకి రావడం అవసరం అన్నారు. దేశంలో ఇతర ప్రాంతాలతో సమానంగా రాష్ట్రం ముందుకు వెళ్లాలంటే ఎన్డీయే కూటమితోనే సాధ్యమన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉష రాణి, టిడిపి డివిజన్ ప్రెసిడెంట్ భాగం సాయి ప్రసాద్, జనసేన పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ వాటాల హరిప్రసాద్, జనసేన పార్టీ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తోటా యుగంధర్, బిజెపి నాయకులు కంచర్ల శీను, కొల్లికొండ నాని, నామాల జ్యోతి, విజయశాంతి ల తో పాటు బిజెపి జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

